www.vishalabharati.com
epaper:vishalabharati.com

1 ANNIVERSARY

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:10, సోమవారం, 30.10.2023



టిపిసిసి అధ్యక్షులు శ్రీ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హనుమాండ్ల యశస్విని రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి.



అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ లు తమ ప్రచార అస్త్రాలను ఒక్కోటిగా బయటకు తీస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో.. బస్సు యాత్రలతో ప్రచారంలో దూసుకుపోతుంది. మరోవైపు ముఖ్యమంత్రి కేసీఆర్ వరుసగా జిల్లాలలో పర్యటిస్తూ బహిరంగ సభలలో మాట్లాడుతున్నారు. ఈ క్రమంలో కెసిఆర్ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడటం అందరిని విస్మయానికి గురిచేస్తుంది. రెండు దఫాలుగా అధికారం అప్పగించిన ప్రజలకు తాము ఏం చేశామో చెప్పాల్సిన విషయాలను పక్కనపెట్టి సంబంధం లేకుండా మాట్లాడుతూ ప్రజలను ఏ మార్చే పని చేస్తున్నారు. గత 60 ఏళ్లలో 11 సార్లు అధికారం చెలాయించిన కాంగ్రెస్ ఏం చేసిందని ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు.

# కేసీఆర్ కు ఓటమి భయం!

- ప్రజల మనసును మార్చేలా బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు
- అధికారం కోసం అడ్డదారుల్లో వెళుతున్న అధికార పార్టీ
- 10 ఏండ్లలో చేసింది చెప్పకుండా విపక్షాలపై ఆరోపణలతో దాటవేత
- గత పాలకులపై తప్పును నెట్టే ప్రయత్నం చేయడంపై సర్వత్రా విమర్శలు
- సోనియమ్మకు గెలుపు గిఫ్ట్ ఇచ్చేందుకు సిద్ధమైన ప్రజలు
- కాంగ్రెస్ గెలిస్తే 3 గంటలు కరెంటు అంటూ రెచ్చగొడుతున్న కేసీఆర్
- రైతుబంధు ఎత్తేస్తారని రైతుల్లో భయాందోళనలు సృష్టిస్తున్న బీఆర్ఎస్ నేతలు
- అధికార పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ గెలుపు ఖాయం

**హైదరాబాద్,విశాలభారతి:**

**కేసీఆర్ పాలనపై విసుగు**

తెలంగాణ వచ్చాక ప్రజలు కేసీఆర్ ను ఆదరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మకు ఇప్పటివరకు ప్రజలు అవకాశం ఇవ్వలేదు. కానీ గత పది ఏళ్లుగా కేసీఆర్ పాలన చూసి విసుగు చెందిన ప్రజలను ఈసారి ఎలాగైనా కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టాలని రెడీగా ఉన్నారు. ఓర్వలేని తనంతో.. ఓటమి భయంతో కెసిఆర్ బహిరంగంగా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారు. తాము పోరాటం చేస్తేనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కెసిఆర్ కంటే ముందు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు ఎంతోమంది తెలంగాణ కోసం తమ గళాన్ని వినిపించిన సంగతిని కేసీఆర్ మర్చిపోవడం దురదృష్టకరం. పదేళ్లు అధికారం చేతిలో పెట్టుకొని కెసిఆర్ ప్రభుత్వం చాలా పనులు చేయకుండా మధ్యలోనే వదిలేసింది. ఇప్పుడు మరోసారి అధికారం ఇస్తే వెలగబెడతామని గొప్పలు చెబుతుంది. మొన్నటికి మొన్న పదేళ్లయినా పట్టించుకోని పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుని సరిగ్గా ఎన్నికల షెడ్యూల్ కి ముందు కొన్ని రోజుల ముందు శంకుస్థాపన చేసి హడావుడిగా తామేదో పాలమూరు జిల్లాను ఉద్ధరించినట్లు జబ్బలు చరుచుకోవడం చూసి తెలంగాణ సమాజం నివ్వెరపోయింది.

**సోనియమ్మకు గిఫ్ట్**

ఓ పక్క కెసిఆర్ మరో పక్క కేటీఆర్, హరీష్ రావు, కవిత వీళ్ళందరి లక్ష్యం ఒక్కటే

..మిగతా 2 లో

## అంతా రాద్ధాంతమే

టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి అప్పట్లో అమెరికాలో ఓ సమావేశంలో పాల్గొని తెలంగాణలో మూడు గంటలు కూడా నాణ్యమైన కరెంటు ఇవ్వడం లేదని.. అదే సమయంలో అధికార పార్టీ 24 గంటలు ఉచిత నాణ్యమైన విద్యుత్ ఇస్తుందని చెప్పకుంటుందని ఆరోపణలు చేశారు. దాన్ని పట్టుకొని కేటీఆర్ టీము సోషల్ మీడియాలో చేసిన రాద్ధాంతం అంతా ఇంతా కాదు. ఇప్పుడు కొడుకు బాటలో తండ్రి పయనిస్తూ బహిరంగ సభలలో ప్రజలను బెదిరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు మొదలుపెట్టాడు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మూడు గంటల కరెంటు మాత్రమే వస్తుందని ప్రజలను రెచ్చగొడుతున్నారు. అదే సమయంలోసంక్షేమ పథకాలు ఆగిపోతాయని, రైతుబంధు రాదని, మళ్లీ అభివృద్ధి కుంటుపడుతుందని, తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి మరో 50 ఏళ్ల వెనుకకు పోతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ తప్పుడు అబద్దాలను ప్రచారం చేస్తూ ప్రజలలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు వస్తున్న క్రమంలో అధికార పార్టీ అడ్డదారులు తొక్కేందుకు సిద్ధమైంది. నయానో భయానో బెదిరింపులకు పాల్పడుతూ కాంగ్రెస్ కేడర్ ని తన కారులో ఎక్కించుకుంటూ రాష్ట్రంలో ఏదో జరిగిపోతుంది అన్న భ్రమలను కలిగించేందుకు సమాయత్తమయింది.



# బీఆర్ఎస్ లీడర్లు కర్ణాటక రండి

## లగ్జరీ బస్సు బుక్ చేస్తాం



- అక్కడ జరుగుతున్న సంక్షేమం చూడండి
- పేదలను పట్టించుకున్నది కాంగ్రెస్ మాత్రమే
- సోనియా లేకపోతే తెలంగాణ వచ్చేది కాదు
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**విశాలభారతి, సంగారెడ్డి:**

ఇందిరా గాంధీ మెదక్ నుంచి పోటీచేసి ఎంపీగా గెలిచి ప్రధాని అయి దేశానికి సేవ చేశారని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఇందిరా గాంధీ సంగారెడ్డిలో అడుగుపెట్టిన తరువాత దేశమంతా కాంగ్రెస్‌ను గెలిపించిందన్నారు. సంగారెడ్డిలోని నుంచి గంజి మైదాన్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ భారీ బహిరంగ సభలో పాల్గొని ఖర్గే ప్రసంగించారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు ఏర్పాటయ్యాయని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ తెలంగాణ గడ్డమీద గెలవకపోయి ఉంటే ఈ సంస్థలు ఏర్పాటు అయ్యేవి కాదన్నారు.

ఇచ్చిన మాట, హామీలను నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని మల్లికార్జున ఖర్గే అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియా గాంధీ, కానీ ఆ విషయం మరిచిపోయి

..మిగతా 2 లో

## నిర్మల్ జిల్లాలో

# బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



- బీజేపీలో చేరిన నల్లా ఇంద్రకరణ్ రెడ్డి
- కిషన్ రెడ్డి సమక్షంలో చేరిక

**విశాలభారతి, నిర్మల్:**

నిర్మల్ మాజీ ఎమ్మెల్యే నల్లా ఇంద్రకరణ్ రెడ్డి బీఅర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆదివారం హైదరాబాద్ లో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్మల్ బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... అవినీతి పాలనను అంతమొందించడానికి, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి నిర్మల్ లో కాషాయ జెండా ఎగురవేసేందుకు ప్రజలంతా

..మిగతా 2 లో



# వెంకటస్వామి కుటుంబానికి కాంగ్రెస్ బంపర్ ఆఫర్

**హైదరాబాద్, విశాలభారతి:**

మాజీ ఎంపీ వెంకటస్వామి కుటుంబానికి కాంగ్రెస్ బంపర్ ఆఫర్ ఇచ్చింది. శనివారం ఉదయం బీజేపీ నేత వివేక్‌తో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. దీంతో పార్టీలోకి వచ్చేందుకు వివేక్ సుముఖత

..మిగతా 2 లో



# కాంగ్రెస్ బస్సు యాత్ర వాయిదా

- రాజీనామాలతో కాంగ్రెస్ ఉక్కిరి బిక్కిరి
- అందుకే కొంతకాలం పోస్ట్ పోన్

..మిగతా 2 లో



# కేసీఆర్ కలిసిన విష్ణువర్ధన్ రెడ్డి

**- కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ విష్ణు**

**విశాలభారతి, హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి గులాబీ గూటికి చేరానున్నరా అంటే అవుననే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఆదివారం విష్ణువర్ధన్ రెడ్డి కేసీఆర్ ను కలిశారు. విష్ణువర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్ టికెట్ ఆశించిన విషయం తెలిసిందే. అయితే ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఆ టికెట్ ఆజాహురుద్దీన్ కు కేటాయించింది. దీంతో తీవ్ర అసంతృప్తికి లోనైనా విష్ణువర్ధన్ అనుచరులు గాంధీ భవన్ వద్ద ఆందోళన చేపట్టారు. రేవంత్ టికెట్లు అమ్ముకోవడం వల్లే తనకు టికెట్ దక్కలేదని చెప్పారు.

# తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామరక్ష



- ఐదు గంటలు కావాలా? 24 గంటలు కావాలా?
- డీకే శివకుమర్ కు సిగ్గుందా?
- 5 గంటలు కరెంట్ ఇస్తామని నిస్సిగ్గుగా అంటున్నాడు
- కోదాడలో ముఖ్యమంత్రి కేసీఆర్

**విశాలభారతి, హైదరాబాద్:**

తెలంగాణకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని, తమ హయాంలో రాష్ట్రంలో కరువు, కర్ఫ్యూ లేవని సీఎం కేసీఆర్ తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా కోదాడలో ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిపై గ్రామాల్లో చర్చ జరగాలని అన్నారు. తాను మట్లాడేంత వరకూ మనకు రావాల్సిన నీటి హక్కుల గురించి కూడా ఎవరూ మాట్లాడలేదని, పంట పొలాలకు సంపూర్ణంగా నీరందించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు.

**'బీసీల చైతన్యం చూపించాలి'**

'బీసీల చైతన్యం చూపించాల్సిన బాధ్యత కోదాడ ప్రజలపై ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్య యాదవ్ ను గెలిపించాల్సిన బాధ్యత బీసీలపై ఉంది. గతంలో కోదాడ నుంచి హాలియా వరకూ పాదయాత్ర చేశాను. ఆ సమయంలో కాలువలకు నీళ్లు రాక ఇబ్బంది పడేవారు. కాళేశ్వరం నీళ్లు రాలేదని భట్టి చెబుతున్నారు. కోదాడకు మూడేళ్లుగా కాళేశ్వరం నీళ్లు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మొద్దు. రైతు బంధు వృథా అని ఆ పార్టీ నేత ఉత్తమ్ అంటున్నారు. వారు అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామంటున్నారు. అది తీసేస్తే రైతు బంధు, రైతు బీమా ఎలా వస్తాయి.?. బీఆర్ఎస్ ను మళ్లీ గెలిపిస్తే రైతు బంధు రూ.16 వేలకు పెంచుతాం. కోదాడలో రూ.10 కోట్లతో బీసీ భవన్ నిర్మిస్తాం.' అని కేసీఆర్ తెలిపారు.

**'కాంగ్రెస్ నేతలకు సిగ్గుండదా?'**

అబద్ధాలు మాట్లాడే కాంగ్రెస్ నేతలకు సిగ్గుండదా.? అంటూ కేసీఆర్ ప్రశ్నించారు. ఇక్కడకు కాళేశ్వరం నీళ్లు రాలేదని భట్టి అన్నాడని, మరి ఇవాళ మునగాల, నడిగూడెం, మోతె మండలాలకు నీళ్లు వచ్చాయా లేదా అనేది

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL PAGE

www.vishalabharati.com
epaper:vishalabharati.com

vishalabharathi Telugu Daily




# కేసీఆర్ కు ఓటమి భయం!

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను ఆపడము. ఇందుకోసం అబద్ధపు ప్రచారాలను.. అసత్యపు కథనాలను.. ఆలోచన లేని మాటలను.. సత్య దూరమైన వాదనలను తన అనుచరులతో.. సోషల్ మీడియా వేదికగా ప్రజల్లో వ్యాప్తి చెందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని, అవినీతి సొమ్మును ఖర్చు పెడుతున్నారు. ఇతర పార్టీలో సీట్లు రాని వారిని తన పార్టీలో చేర్చుకుంటు.. పార్టీలో సముచితస్థానం ఇస్తామని వారికి హామీ ఇస్తూ.. ప్రలోభాలకు గురి చేస్తూ.. మభ్య పెడుతూ ఎన్నికలలో విజయం సాధించి అధికారం చేపట్టాలని ఉవ్విళ్లరుతుంది. కానీ ప్రజలకు అన్నీ తెలుసు. ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తూనే ఉంటారు. నిజాయితీ ఉన్న కాంగ్రెస్ పార్టీని, నేతలను ఆదరించేందుకు ఈసారి ఎన్నికల్లో హస్తం పార్టీకి అధికారం కట్టబెట్టాలని ప్రజలు ఎప్పుడో నిర్ణయించుకున్నారు. అధికార పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా.. ఎన్ని బ్లాక్ మెయిలింగ్ ప్రకటనలు చేసిన.. వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి కాంగ్రెస్ ను ఆశీర్వదించేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను గమనిస్తే.. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు ఈసారి కాంగ్రెస్ గెలుపును గిఫ్ట్ గా ఇచ్చేందుకు ప్రజలు నిర్ణయించుకున్నట్లు కనిపిస్తుంది.

# బీఆర్ఎస్ లీడర్లు కర్ణాటక రండి

**మొదటిపేజీ తరువాయి**

రాహుల్, ప్రియాంక గాంధీలపై బీఆర్ఎస్ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు న్యాయం చేసింది కాంగ్రెస్, కానీ తెలంగాణను మోసం చేసింది బీఆర్ఎస్ అన్నారు. సోనియా లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేయగానే కేసీఆర్ సోనియా ఇంటికెళ్లి ఆమెను కలిశారని.. కానీ మరుసటిరోజే కేసీఆర్ ఆ విషయం మరిచిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పేదల కోసం ఆలోచిస్తుంది, భూ సంస్కరణలు తీసుకొచ్చింది, బ్యాంకులను జాతీయం చేశామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చాం. అందరికీ విద్య అందించేందుకు కృషిచేశామని చెప్పారు.

కర్ణాటకలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నాం. ఇప్పుడు తెలంగాణకు 6 గ్యారంటీలు ఇచ్చాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి హామీని నెరవేర్చుతామని చెప్పారు. కర్ణాటకలో మహిళలు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఒక్క లగ్జరీ బస్సు ఇస్తాం, అందులో జగ్గారెడ్డి, హనుమంతరావు లాంటి



కాంగ్రెస్ నేతలు సగం మంది, బీఆర్ఎస్ నేతలు సగం మంది బస్సులో తిరిగి విషయాలు చూపించాలన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో ప్రతి ఒక్కరిపై రూ.5 లక్షల అప్పు ఉందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత కేసీఆర్ దే అన్నారు. సంస్థలను సైతం అమ్మేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని విమర్శించారు.

రైతులకు రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామన్నారు ఖర్గే. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు అందిస్తామని చెప్పారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతినెల మహిళలకు రూ. 2500 ఇస్తామన్నారు. అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇస్తాం. ప్రతి మండలంలో ఓ ఇంటర్నేషనల్ స్కూల్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందించడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉందన్నారు. ఓట్ల కోసం ఈ విషయాలు చెప్పడం లేదు, కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజలకోసం పనిచేస్తుందన్నారు. పార్టీ శ్రేణులు అందరు కలిసి పనిచేసి కాంగ్రెస్ ను అధికారంలోకి తేవాలని మల్లికార్జున ఖర్గే పిలుపునిచ్చారు. అబద్ధాలు చెప్పేవాళ్లను నమ్మవద్దని, జగ్గారెడ్డి లాంటి నేతల్ని గెలిపించాలని ఖర్గే రాష్ట్ర ప్రజలను కోరారు. కేవలం ఒక్క నేత ఎమ్మెల్యే అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాదని, పార్టీ అభ్యర్థులు భారీ సంఖ్యలో విజయం సాధిస్తే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. అంతకుముందు సంగారెడ్డిలో ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహించింది. తారా డిగ్రీ కాలేజీ నుంచి గంజి మైదాన్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, తదితర పార్టీ నేతలు పాల్గొన్నారు. సంగారెడ్డి సభ అనంతరం మల్లికార్జున ఖర్గే మెదక్ బయలుదేరి వెళ్లారు.



## వెంకటస్వామి కుటుంబానికి

# కాంగ్రెస్ బంపర్ ఆఫర్

**మొదటిపేజీ తరువాయి**

వ్యక్తం చేశారు. వివేక్ కుమారుడు వంశీకి చెన్నూరు టికెట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ఒప్పుకుంది. దీంతో వివేక్ పెద్దపల్లి ఎంపీ బరిలోకి దిగనున్నారు. ఇప్పటికే వివేక్ సోదరుడు, మాజీ మంత్రి వినోద్‌కు బెల్లంపల్లి టికెట్ ఇచ్చింది. కాగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి శనివారం బీజేపీ నేత, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామితో భేటీ అయ్యారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ పరిధిలోని వివేక్ వ్యవసాయ క్షేత్రానికి రేవంత్ గన్‌మెన్ కూడా లేకుండా ఒంటరిగా వచ్చారు. దాదాపు గంటన్నరపాటు ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా వివేక్‌ను కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా రేవంత్ ఆహ్వానించినట్లు సమాచారం. కాగా, వివేక్ కాంగ్రెస్‌లో చేరతారంటూ కొద్ది రోజులుగా వినిపిస్తున్న ఊహాగానాలకు ఈ భేటీతో బలం చేకూరినట్లయింది

# నిర్మల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**మొదటిపేజీ తరువాయి**

ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ చేరికలు నిర్మల్ లో బీజేపీ గెలుపుకు తోడ్పడుతుందని అన్నారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పాలన పట్ల ప్రజలు విసుగు చెంది ఈ సారి మార్పుకు సిద్ధమయ్యారని, ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ గెలుపును ప్రజలు నిర్ణయించారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బడుగుబలహీన వర్గాలకు న్యాయం జరగలేదని, కాంగ్రెస్ హయాంలోనూ వారికి న్యాయం జరగలేదని మండిపడ్డారు. పేదలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా న్యాయం జరగాలంటే బిజెపి అధికారంలోకి రావాలన్నారు. గజ్వేల్ అభివృద్ధిని చూసేందుకు బీజేపీ నేతలు వెళ్తే .. ముఖ్యమంత్రికి అంత ఉలుకెందుకని బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలకు అన్ని పథకాలు అందినట్లయితే సిఎం ఎందుకు భయపడుతున్నట్లని నిలదీశారు. గజ్వేల్ ఏమైనా కెసిఆర్ ప్రైవేట్ ఆస్తా? అక్కడికి వెళ్తే అడ్డుకునే హక్కు ఆయనకు లేదన్నారు.పార్టీ ఆవిర్భావం నుంచి ఉద్యమ నాయకులను కాదని అనుకూలమైన వ్యక్తులకే సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రైతులు అమాయకులు అనుకోవద్దని, రైతుల శక్తి ఏంటో వచ్చే ఎన్నికల్లో చూపిస్తారన్నారు. కాంగ్రెస్ హయాంలో కమిషన్లు తీసుకుంటే.. బిఆర్ఎస్ హయాంలో వాటాలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపణలు చేశారు. కేసీఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థులంతా తెలంగాణను దోచుకున్నారని మాజీ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి విమర్శించారు.

# కాంగ్రెస్ బస్సు యాత్ర వాయిదా

**విశాలభారతి, హైదరాబాద్:**

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న విజయభేరి బస్సు యాత్ర తాత్కాలికంగా వాయిదా పడింది. అక్టోబర్ 30న భువనగిరి పార్లమెంటు పరిధిలోని జనగామ, ఆలేరు, భువనగిరి అసెంబ్లీ నియోజక వర్గాలల్లో యాత్ర నిర్వహించాల్సి ఉంది. అనివార్య కారణాల వల్ల ఈ యాత్రను వాయిదా వేస్తున్నట్టు పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. తిరిగి ఎప్పుడు నిర్వహిస్తామన్న విషయాన్ని తరువాత తెలియజేస్తామని వివరించారు. అయితే, అనివార్యకారణాల వల్లనే యాత్ర వాయిదా వేసినట్లు చెబుతున్నప్పటికీ.. టికెట్ రాని నాయకులు తీవ్రంగా స్పందిస్తుండడం, కొందరు పార్టీని వీడడం, రాజీనామాలు చేస్తుండడంతో ముందు వాటిని నిలువరించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. అంతేకాకుండా సోమవారం యాత్రలో పాల్గొనాల్సిన ముఖ్యఅతిథి రాష్ట్ర పర్యటన షెడ్యూల్ ఖరారు కాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



## తెలంగాణకు బీఆర్ఎస్

# పార్టీయే శ్రీరామరక్ష

**మొదటిపేజీ తరువాయి**

ప్రజలు చెప్పాలని అన్నారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టును అనుసంధానించే బాధ్యత తనదేనని కేసీఆర్ స్పష్టం చేశారు. వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలు అని కాంగ్రెస్ అంటోందని, తాము మాత్రం రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతలు ప్రాజెక్టులు ఆపారని, గతంలో అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణకు ఏం చేశారో అంతా తెలుసని అన్నారు. కాంగ్రెస్ హయాంలో, తమ హయాంలో అభివృద్ధిని పోల్చుకోవాలని సూచించారు. ఓటు మన భవిష్యత్తుకు అస్త్రమని, ప్రజాస్వామ్యంలో ఓటుకు మించిన శక్తి లేదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు విజ్ఞతతో వ్యవహరించాలని, మళ్లీ బీఆర్ఎస్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

**తుంగతుర్తి పోరాటాల గడ్డ**

కోదాడ సభ అనంతరం తుంగతుర్తి ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. గతంలో ఎన్ని పోరాటాలు చేసినా, ఏ ప్రభుత్వమూ కనికరం చూపలేదని, దీంతో కరువు ఛాయలతో పంటలు లేక ప్రజలు వలస వెళ్లే దుస్థితి ఏర్పడిందన్నారు. తుంగతుర్తి పోరాటాల గడ్డ అని, దీన్ని చూస్తుంటే తనకు సంతృప్తిగా ఉందని అన్నారు. ప్రస్తుతం గోదావరి నీటితో ఈ ప్రాంతం కళకళలాడుతుందన్నారు. తెలంగాణను మించేలా పెద్ద పెద్ద రాష్ట్రాలున్నాయని, అయితే అన్నింటినీ తలదన్నేలా రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని తెలిపారు. తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజల్లోనూ ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.



# ఊపందుకుంటున్న కాంగ్రెస్

- కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఉత్తమ్ పద్మావతి

**కోదాడ విశాల భారతి:** కోదాడ నియోజకవర్గంలో రోజురోజుకు వలసల పరంపరతో కాంగ్రెస్ పార్టీ ఊపందుకుంటుంది. మునగాల, చిలుకూరు, అనంతగిరి మండల పరిధిలోని పలు గ్రామాల్లోని బీఆర్ఎస్ కార్యకర్తలు వందల సంఖ్యలో కుటుంబీకులు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, వేనేపల్లి చందర్రావు బీఆర్ఎస్ పార్టీ నుండి వలస వచ్చిన నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ పద్మావతి, వేనేపల్లి చందర్రావులు మాట్లాడుతూ రేపు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి రాబోతుందని అన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు ప్రజలు వివిధ పార్టీ నాయకులు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న కుట్రలో కుతంత్రాల మూలంగా విసుగు చెందిన ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై ఆవేశంతో ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ కొణతం ఉమా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగయ్య, వంగవీటి రామారావు, నాగేంద్రబాబు, బుర్ర పుల్లారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధిని ఆశీర్వదించండి ఎమ్మెల్యే సైదిరెడ్డి

**నేరేడుచర్ల విశాల భారతి:** అభివృద్ధి చేసిన ఆశీర్వదించండనీ నియోజకవర్గ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని BRS ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించాలని కోరుతూ,చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గర నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ఆశీర్వాదంతో 3500 కోట్లతో నియోజకవర్గంలో ప్రతి గ్రామం, మున్సిపాలిటీ అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ పార్టీనే అని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మీద అభిమానంతో నేరేడుచర్ల గ్రంథాలయ చైర్మన్ మార్కండేయ సొంతంగా ఎన్నికల ప్రచారం కోసం కొత్త పాట విడుదల చేయడం జరిగింది. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ,ఫోన్ కాల్ తో కూడా స్పందించే ఎమ్మెల్యే దొరకడం నియోజకవర్గ ప్రజల అదృష్టమని,ఎమ్మెల్యే సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఇంకా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. తొలి మలిదశ ఉద్యమ నాయకులు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొణతం లచ్చి రెడ్డి వారి అనుచరులు శ్రీను నాయక్,తదితరులు శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నాగేండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,పట్టణ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొణతం సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, చెరువు సంఘం అధ్యక్షులు పేరబోయిన వీరయ్య,కౌన్సిలర్ సాయి,పట్టణ ఇన్చార్జి మన్సూర్ అలీ,మార్కెట్ చైర్మన్ వల్లంశట్ల రమేష్ బాబు,మాజీ సర్పంచ్ ఆకారం వెంకటేశ్వర్లు, మహిళ అధ్యక్షురాలు కట్టా కళావతి,యూత్ అధ్యక్షుడు పోకబత్తిని రాజేష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా

# నిలుస్తున్న హనుమాన్ భక్త మండల్ సభ్యులు

**తుంగతుర్తి,విశాలభారతి**: తుంగతుర్తి,విశాలభారతి: మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన పోలేపక గగన్దీప్ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. గగన్ దీప్ కుటుంబ సభ్యులకు హనుమాన్ భక్త మండల్ సభ్యులు ఆర్థిక సహాయంగా అర కింటా బియ్యం అందజేశారు. భక్త మండల సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తామని అన్నారు. గ్రామ ప్రజలను ఎల్లవేళల ఆదుకుంటూ ఎవరికి ఏ ఆపద వచ్చినా మా హనుమాన్ భక్త మండల్ సభ్యులు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త మండల సభ్యులుచిటుకల సోమయ్య, వీరబోయిన మల్లయ్య,బాసనీ గంగరాజు, అబ్బ గాని రవి, వెలిశాల వెంకన్న, వెలిశాల రాజు, జటంగి పరమేష్, పొన్నం నరసయ్య, అనంతుల వెంకన్న, భూపతి సైదులు, లింగయ్య, అనిల్,చంద్రయ్య, వెంకన్న, యాకయ్య, సందీప్ నరసయ్య, పరశురాములు ముత్తయ్య, మల్లయ తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి జలాలు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

**తుంగతుర్తి విశాల భారతి:** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడతారని తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అన్నారు . విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గోదావరి జలాలు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. తిరుమలగిరి ముఖ్యమంత్రి సభ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల ముందు అరెస్టులు ప్రజాస్వామ్యక చర్యలని అన్నారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం యుద్ధ ప్రాతిపదికన గోదారి జలాలను తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసింది కాంగ్రెస్ నేనని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తుంగతుర్తి నియోజకవర్గంలో ఇసుక మాఫియా ల్యాండ్ మాఫియా వైన్స్ మాఫియా అత్త రాజకీయాలు అధికార పార్టీ నాయకులు అండదండలతో ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారు ఉన్నారు. బిఆర్ఎస్ నాయకులను ఈ నియోజకవర్గ నుండి తరిమికొట్టి రోజు వస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజర్ తో గెలుస్తాడన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసే ఆర్ గ్యారంటీ పథకాలను ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నమస్కారం సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ రవి, జయంతి వంశీ తదితరులు పాల్గొన్నారు.




# యువత సతమవుతున్నారు

- రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి

**నేరేడుచర్ల విశాల భారతి:** తెలంగాణ యువత నిరుద్యోగం తో సతమతమవుతున్నారని రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రములో తెలంగాణ ప్రజాస్వామిక వేదిక,జాగో తెలంగాణల ఆధ్వర్యంలో ఓటరు చైతన్య యాత్రలో ఓటు హక్కు సద్వినియోగం ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును వివరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి మాట్లాడుతూ తెలంగాణ వస్తే అందరికీ ఉద్యోగాలు వస్తాయి,గుడిసెలు ఉండవు,రైతులకు గిట్టుబాటు ధర ఉంటుందని ఆశించాము. కాని అందుకు విరుద్ధంగా అప్రజాస్వామిక పాలన నడుస్తోందని, హక్కుల కాలరాయబడుతున్నాయి.అలాగే యువత నిరుద్యోగంతో సతమతమవుతున్నారు.మహిళలపై దౌర్జన్యాలు పెరిగాయి. సంక్షమ పథకాల పేరుతో కొద్దిపాటి ఫలాలను అందించి ప్రజల సంపదనంతా దోపిడి చేస్తూ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారు. రాజ్యాంగ వ్యవస్థ ల విధ్వంసం తో కేంద్ర ప్రభుత్వం నిరంకుశ పాలనను కొనసాగిస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ, నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలంటే ఓటును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి,రిటైర్డ్ ఐఏఎస్ ఆకనూరి మురళి,అంబటి నాగయ్య,ప్రొఫెసర్ లక్ష్మి నారాయణ,ప్రొఫెసర్ పద్మజా షా ,చలపతిరావు,ఆల్దాస్ జానయ్య నైనాల గోవర్ధన్,మట్టి మనిషి పాండురంగారావు, ప్రదీప్ గోవర్ధన్,హరి,చందర్ రావు,భిక్షం,పల్లయ్య,కర్నాకర్ ప్రజాసంఘాలు,న్యూడెమోక్రసీ ప్రతినిధులు,మహిళా సంఘాలు రాజకీయ పార్టీలు పాల్గొన్నారు.

## ముగురు స్వతంత్ర అభ్యర్దులకు

# నామినేషన్ ఖర్చు భరిస్తాను

- ఎన్నారై జలగం సుధీర్

**కోదాడ విశాల భారతి:** డాక్టర్ బిఆర్ అంబెద్కర్ ఆశయ సాధనలో సామాన్యుడు సైతం ఎన్నికల్లో పోటి చేయటానికి అవకాశం కల్పించారు. ప్రస్తుతానికి తాను చేసిన పనులను మరియు గెలిస్తే చేయబోయే పనులను చెప్పుకోవటానికి నామినేషన్ ప్రక్రియ ముఖ్యం అని ఎన్నారై జలగం సుధీర్ అన్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో జరిగే ఎన్నికల్లో ముఖ్యంగా యువత పాల్గొని గెలుపు ఓటములకు సంబంధం లేకుండా ప్రజా సమస్యల మీద తమ అలోచనలు వివరించాల్సిన అవసరం ఉంది అన్నారు. 2001 నుండి నేటివరకు నేను బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పటికి, ప్రజాస్వామ్య పద్దతిలో జరుగుతున్న ఎలక్షన్ లలో యువత పాల్గొనే విదంగా ప్రోత్సాహం అందించాల్సిన అవసరం నేటి సమాజం మీద ఉందాని అన్నారు. అభ్యర్దుల గుణగణాలను పరిశీలించి ప్రజలు తమకు నచ్చిన వ్యక్తిని ఎన్నుకోవచ్చు. కోదాడ నుండి అసెంబ్లికి పోటిచేసెందుకు సిద్దపడే యువత నుండి ముగ్గురు వ్యక్తులకు నామినేషన్ కు అయ్యే ఖర్చును జలగం సుధీర్ స్పాన్సర్ చేయటానికి ముందుకు వచ్చారు. ఒక్కొక్కరికి నామినేషన్ ఖర్చు 10,000 ఎస్సీ ఎస్టీ లు అయితే 5000 చొప్పున ముగ్గురు యువకులకు ఈ సహాయం అందించే అవకాశం ఉందని తెలిపారు. ఈ ఎలక్షన్ లలో పాల్గొనటానికి ఇంట్రస్ట్ ఉన్నవారు తమ బయోడేటాను 8125877729 Whatsapp నంబర్ కు గాని, betterkodad@gmail.com ఈమెయిల్ కు గాని పంపాల్సిందిగా సుధీర్ కోదాడ యువతకు విజ్ఞప్తి చేశారు.



# అక్రమాలపై ఫిర్యాదులకు సీ-విజిల్ యాప్

- సాంకేతికత దన్నుగా కోడ్ ఉల్లంఘనలపై నిఘా
- వంద నిమిషాల్లోనే... పరిష్కారం
- వేగంగా చర్యలు తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి






**ముస్తాబాద్,విశాలభారతి:** అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగస్తోంది. ఎన్నికల వేళ జరిగే అక్రమాలను పౌరులు ఎప్పటికప్పుడు సీవిజిల్ యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయవచ్చు. ఎవరైనా కోడ్‌ను ఉల్లంఘించినా కూడా ఆ ఘటనలను ఈయాప్‌ద్వారా తెలియజేయవచ్చు. ఆయా పార్టీల అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు వంటి వివరాలను నేరుగా 'సీవిజిల్' యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. అలాగే లౌడ్‌స్పీకర్లు వాడినా, మతాలు, కులాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, పర్మిషన్ లేకుండా ఎన్నికల ర్యాలీలు నిర్వహించినా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఈ యాప్‌ను గూగుల్, యాపిల్ ప్లే స్టోర్ల నుంచి డౌన్‌లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న అక్రమాలను పొందుపరచవచ్చు. ఈ యాప్‌ను ఇప్పటికే పది లక్షల మంది పౌరులు డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై పది నిమిషాల వ్యవధిలోనే సంబంధిత అధికారులు అక్కడికి వచ్చి తగిన చర్యలు తీసుకుంటారు. ఈ చర్యల ద్వారా ప్రజల్లో, వ్యవస్థలో జవాబుదారీతనం పెరుగుతుందని ఎన్నికల కమిషన్ భావిస్తున్నది.

**వంద నిమిషాల్లోనే... పరిష్కారం**

స్మార్ట్‌ఫోన్‌లో గుగూల్ ప్లే స్టోర్ నుంచి సీవిజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అందులో వివరాలను నమోదు చేసుకోవాలి. ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందో దానికి సంబంధించిన ఫొటో లేదా వీడియో తీసి దాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో నాయకులతో కూడిన ఫ్లెక్సీలు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిధుల ఫొటోలు, ఇలాంటి కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే వాటిని యాప్‌లో ఒక్క క్లిక్‌తో అప్‌లోడ్ చేయొచ్చు. సీవిజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసిన ఫిర్యాదులను ఎన్నికల సంఘం వెంటనే పరిశీలిస్తుంది. వంద నిమిషాల్లోనే చర్యలకు పూనుకుంటుంది. యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నంబర్లను ఈసీ గోప్యంగా ఉంచుతుంది.

**వేగంగా చర్యలు తీసుకుంటాం**

ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై సీవిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే విధానంపై ప్రజలకు, అధికార యంత్రాంగం అవగాహన కల్పిస్తుంది. ఈ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదుపై వెంటనే చర్యలు తీసుకుంటాం. ఎన్నికల అక్రమాలపై సీవిజిల్ యాప్‌తోపాటు 1950 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి కూడా ఫిర్యాదు చేయొచ్చు.



# బీఆర్ఎస్తోనే పేదలకు మేలు

- నిరుపేదల సంతోషంగా ఉండాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం
- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం
- ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్

విశాలభారతి,ఆమనగల్లు: బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే పేదలకు మేలు జరుగుతుందని, సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించి గెలిపించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఆమనగల్లు మార్కెట్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ అన్నారు.ఆదివారం ఉదయం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో గడప గడపకు బిఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు.11వ వార్డులో వైస్ చైర్మన్ తోట గిరియాదవ్,మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రచారాన్ని నిర్వహించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ మ్యానిఫెస్ట్ ను, తెలంగాణ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గడపగడపకు కేసీఆర్ సంక్షేమ పథకాలు అందయని, బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే పేదలకు మేలు జరుగుతుందని, సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించి మరోసారి గెలిపించాలని ఓటర్లను కోరారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.ఎవరో వచ్చి ఏదో చెబుతారని,నమ్మి మోసపోతే తర్వాత గోసపడతామన్నారు. ప్రజలందరిని కంటిరెప్పలా కాపాడుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్కు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ మేని ఫెస్టోలో పేదలను ఆదుకునేలా పథకాలు పొంది, నిరుపేదలసంతోషంగా ఉండాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. పెన్షన్ల పెంపు, సౌభాగ్యలక్ష్మి ద్వారా నిరుపేద మహిళలకు రూ. 3వేలను అందిస్తారన్నారు.ఒక్కసారి ఆలోచన చేసి బీఆర్ఎస్ పార్టీనిగెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జహంగీర్, సైదులు, ప్రసాద్, సతీష్, శివ, రంజిత్, గోపి, వినయ్,అప్సర్,తోట కృష్ణ,మహేష్ తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే వికలాంగుల సమస్యలు పరిష్కారం

- కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి
- కసిరెడ్డికి మద్దతుగా వికలాంగుల ఆత్మీయ సమ్మేళనం

**విశాలభారతి,అమనగల్లు:** కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వికలాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.నియోజకవర్గ వికలాంగులు కసిరెడ్డి నారాయణ రెడ్డికి మద్దతుగా రాష్ట్ర వికలాంగుల సంఘము అధ్యక్షులు ఆవుల వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పట్టణములో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, పీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కసిరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తిపై బిఆర్ఎస్ సవతి ప్రేమ చూపిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తానని అన్నారు. వికలాంగుల రిజర్వేషన్ల కోసం చట్టసభల్లో వివరిస్తానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగులను భర్తీ చేస్తామని, రాష్ట్రంలో నిరుద్యోగుల వయోపరిమితి పెరుగుతుందని, నిరుద్యోగులను నట్టేట బిఆర్ఎస్ ముంచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత విజయ్,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా వికలాంగుల అధ్యక్షులు బొడ్డుపల్లి శంకర్,రాష్ట్ర నాయకులు సాజిద్ అలీ,నియోజకవర్గం అధ్యక్షులు వెంకటయ్య, వివిధ మండలాల అధ్యక్షులు చెన్నకేశవులు, మల్లేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో చేరిన వెంకటేశ్వర్లు గౌడ్

**విశాలభారతి, ఆమనగల్లు**:కల్వకుర్తి అభివృద్ధి కమిటీ చైర్మన్ యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సుద్దపల్లి సర్పంచ్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ తో పాటు సుమారు 200 మంది బిఆర్ఎస్, బీజేపీ నాయకులు హైదరాబాద్ లో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరినారు. దీంతో నియోజకవర్గంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది.

# ఓటర్లు తలుచుకుంటే చరిత్రని తిరగరాయగలరు.

- యువ నాయకులు న్యాలపట్ల నరేందర్ రెడ్డి



**విశాలభారతి,ఆమనగల్లు:**కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టాలని ఆమనగల్లు మండల యువ నాయకులు న్యాలపట్ల నరేందర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడికి ఓటు వేసి గెలిపించాలని, మన నియోజకవర్గం ప్రజల తీర్పు రాష్ట్రంలో ఒక పెను మార్పు వచ్చేలా ఉండాలని తెలిపారు. నియోజకవర్గం ప్రజలు ఒకసారి ఆలోచించాలని, నియోజకవర్గం ఎవరితో సాధ్యం అవుతుందో అది గమనించాలని కోరారు. ఎవరెరో వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి ఓటు అడగటానికి వస్తారని అలాంటి వారిని ప్రశ్నించాలన్నారు.ప్రశ్నించడం మన హక్కు అని మర్చిపోవద్దన్నారు.ఓటర్లు తలుచుకుంటే చరిత్రని తిరగరాయ గలరని,డబ్బు, మద్యం, దృఢ సంకల్పం ముందు విఫలమవుతాయని ఓటు పౌరుడా నియోజకవర్గ స్థాయి నుండి రాష్ట్ర పాలన నీ ఓటుతో శిలా శాసనమవుతుందన్నారు . మనం వేసే వేసే ఒక్క ఓటుతోనే మన నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది అనే విషయాన్ని నియోజకవర్గంలోని ప్రతి ఓటరు గమనించాలని నరేందర్ రెడ్డి కోరారు.



# ఇబ్రహీంపట్నంలో కాషాయజెండా ఎగురవేస్తాం.

**విశాలభారతి ,ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నంలో కాషాయజెండా ఎగురవేస్తామని బీజేపీ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని వైష్ణవీ గార్డెన్స్లో బీజేపీ శక్తికేంద్రాల ఇంచార్జ్లు, ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఈ ప్రాంతానికి ఎంచేసిందో ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి ఎంచేసిందో చెప్తూ, తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామనే భరోసాను కల్పిస్తూ ఇబ్రహీంపట్నంలో కాషాయజెండా ఎగురవేస్తామని ధీమాను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు బీజేపీ శక్తికేంద్రాల ఇంచార్జ్లు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్

**బాల్కొండ,విశాలభారతి:** తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ పార్టీ మంత్రి ప్రశాంత్ రెడ్డి బాల్కొండ ప్రజలను నిలువు దోపిడీ చేశారని,ఒకే కాంటాక్టర్ ను పెట్టుకొని కోట్ల రూపాయల దోపిడీ చేశారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు.బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం బడాభీంగల్, మెండోర గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ గారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఒక అవకాశం ఇవ్వాలని తనను బాల్కొండ ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని పంట పెట్టుబడి సహాయం కింద ఎకరానికి ప్రతి సంవత్సరానికి 15వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తామని తెలిపారు.భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12వేల సాయం అందిస్తామని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు. ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తామని తెలిపారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కార్యకర్తలు గడపగడపకు ప్రచారం

- ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి.

**సైదాపూర్,విశాలభారతి:** మండలంలోని అమనగుర్తి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి ప్రతి గడపకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలిపారు. సర్పంచుల పోరం మండల అధ్యక్షులు కొండ గణేష్ మాట్లాడుతూ వార్డులో గడపగడపకు మన ఎమ్మెల్యే సతీష్ కుమార్ చేసిన అభివృద్ధి పనులను గ్రామస్తులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సమస్యలని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అండగా ఈ ప్రభుత్వం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో సతీష్ కుమార్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఈ ప్రభుత్వందే అన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి వెన్కేపెల్లి సింగర్ విండో అధ్యక్షులు బిల్లా వెంకట్ రెడ్డి కొత్త తిరుపతిరెడ్డి రాయిచెట్టి చంద్రయ్య సర్జన ఎల్లయ్య ముత్యాల వీరారెడ్డి భీమ్ రెడ్డి అరుణ్ రెడ్డి ఆడేపు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలను విమర్శించిన అన్నపూర్ణమ్మ

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలంలోని ఇనాయత్ నగర్,అమీర్ నగర్ గ్రామాల్లో గతంలో పోడుభూముల గురించి మహిళలు,రైతులు పోరాటం చేస్తే వాళ్ళ పైన లాఠిఛార్జ్ చేయించిన ఘనత కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రభుత్వాలదే అని మాజీ ఎమ్మెల్యే,బాల్కొండ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ ప్రజలకు గుర్తు చేశారు.ఇనాయత్ నగర్,అమీర్ నగర్ గ్రామాల్లో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను సామాన్య ప్రజలకు అందించడంలో బిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి,అతని సోదరుడు గ్రామాల్లో యువతకు గంజాయి అలవాటు చేస్తూ వాళ్ళ జీవితాలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉండి చేయనిది ఇప్పుడు మళ్ళీ అధికారం ఇస్తే అది చేస్తాం ఇది చేస్తామని మేనిఫెస్టోలతో రావడం హాస్యాస్పదమన్నారు.మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రతీ పనిలో 30% కమిషన్లు తీసుకున్నాడని విమర్శించారు. వేముల ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గంలో సంక్షేమ పథకాలను కేవలం బిఆర్ఎస్ నాయకులకే ఇచ్చుకుని సామాన్య ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. పూటకో పార్టీ మారే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు కొత్తగా గ్యారంటీలు ఇస్తామని ముందుకు వస్తున్నారని,వాళ్లు గెలిస్తే ఒకటే పార్టీలో ఉంటామని ముందు గ్యారంటీ ఇచ్చాకే ప్రజల మధ్యలోకి రావాలని హెచ్చరించారు.రాష్ట్రంలో ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్ వేసిన అన్ని పరీక్షల పేపర్లు లీకులు కావడంతో నిరుద్యోగుల జీవితాలను భ్రష్టు పట్టించిన ఘనత చేతకాని ఈ బిఆర్ఎస్ అసమర్థ ప్రభుత్వానికే చెల్లుతుందని విమర్శించారు.రాష్ట్రంలో డబల్ ఇంజిన్ బిజెపి సర్కార్ వస్తే ప్రతి వ్యక్తి జీవితం బాగుంటుందన్నారు.గ్రామాల్లో అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు పంపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ కూడా కేంద్ర ప్రభుత్వం పేరు బయట పెట్టలేదన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతు తెలిపి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.బాల్కొండలో అన్నపూర్ణమ్మని గెలిపిస్తే ఇన్ని సంవత్సరాలుగా చేయని అభివృద్ధిని కనివిని ఎరుగని రీతిలో చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఇనాయత్ నగర్ గ్రామ ఉప సర్పంచ్ భర్త కమ్మరి రాజేశ్వర్ అన్నపూర్ణమ్మ గారి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్,మండల అధ్యక్షుడు కట్ట సంజీవ్,ఇగుర్ల రవి,మాజీ సర్పంచ్ లక్ష్మినర్సయ్య,మాజీ సర్పంచ్ భూమారెడ్డి,రాజన్న,భూమారెడ్డి,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ

- యంఎ ఖలీల్

**విశాలభారతి, అమనగల్లు:** రాష్ట్రంలో మైనార్టీలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ యంఎ ఖలీల్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ 2014 ఎన్నికల సమయంలో మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇస్తామని లక్షలాది దరఖాస్తులు తీసుకుని తూతూమంత్రంగా కొందరికే లోన్లు ఇవ్వడంపైనా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు తప్ప అసలైన నిరుపేద మైనార్టీలకు మిగతా 4 లో ...ర్నారు. కార్పొరేషన్ లోన్లతో మైనార్టీలకు పెద్దగా ఒరిగేదేమీ లేదని.. మైనార్టీల సంక్షేమం కోసం మైనార్టీ బంధు ఎందుకు ప్రకటించలేదని ఆయన డిమాండ్ చేశారు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.12 శాతం ఇస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం మైనార్టీలను మోసం చేసిందని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.ఈ సమావేశంలో మైనార్టీ నాయకులు ఖాదర్, గౌస్, ఖాదర్,షర్ఫొద్దీన్, మాజీద్, రహీమ్,నిరంజన్, తయ్యాబ్, గౌస్, అలీమ్, నాజర్, జహంగీర్, సలీమ్, జహంగీర్,కరీం, బాబా పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌లో చేరికలు

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం బాబాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ నేత ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముత్యాల సునీల్ కుమార్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే బంగారు తెలంగాణ సాధ్యమని చేరిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామాల్లో కారు జోరు... జోష్ లో కార్యకర్తలు.

- 5గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారం.
- గ్రామ గ్రామాన సతీష్ కుమార్ కు అపూర్వ స్వాగతం.
- గజమాలతో సుందరిగిరిలో ఘన స్వాగతం పలికిన సింగిల్ విండో చైర్మన్ రమణారెడ్డి.

**చిగురుమామిడి,విశాలభారతి:** జై తెలంగాణ, జై కేసీఆర్, జై సతీష్ కుమార్,కారు గుర్తుకే మన ఓటు అంటూ మారుమోగుతున్న పల్లెలు,ఎటు చూసినా గులాబీ వనం,దండులా సతీష్ కుమార్ వెంట కదులుతూ కదంతొక్కిన గులాబీ శ్రేణులు,ప్రజలు మహిళలు.హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జి మాజీ మంత్రి పెద్దిరెడ్డిలు చిగురుమామిడి మండలం రేకొండ, బొమ్మనపల్లి ,సుందరగిరి, ఉల్లంపల్లి, కొండాపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.సుందరగిరి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 60ఏళ్లలో లేని అభివృద్ధి ఈ తొమ్మిదిన్నర ఏళ్లలో చేసి చూపించామని దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో నెంబర్ వన్ స్థానంలో ముందుకు దూసుకుపోతుందని, దేశంలోని అన్ని రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు విని మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్, బిజెపి పార్టీలు పాలించే రాష్ట్రాల పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని స్వయంగా అక్కడి ప్రజలే చెబుతున్నారని, స్వర్గధామంగా ఉన్న తెలంగాణను అంగడి చేసుకోవద్దని 24 గంటలు ఉచిత కరెంట్,రైతుబంధు రైతు బీమా, విద్య, వైద్య పారిశ్రామిక రంగాలలో అగ్రగామీగా తెలంగాణ విలసిల్లుతుందని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాలలో బీఆర్ఎస్ శ్రేణులకు, సతీష్ కుమార్ కు అపూర్వ స్పందన లభిస్తుంది అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు.ప్రతి గ్రామంలో ఈ తొమ్మిదిన్నర ఏళ్లలో చేసిన అభివృద్ధి కరపత్రాలను బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు అందిస్తున్నారు వాటిని శ్రద్ధగా చదివి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత రెడ్డి,జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి పలు గ్రామాల సర్పంచులు,ఎంపిటిసి సభ్యులు,కార్యకర్తలు,నాయకులు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ బిఆర్ఎస్

- జైపాల్ యాదవ్

**విశాలభారతి,అమనగల్లు:** తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, ప్రజా సంక్షేమ ఫలాలను అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు తిరుగు ఎదురులేదని కడ్తాల్ మండల మక్తమధారం గ్రామానికి చెందిన నాయకులు ముక్తకంఠంతో నినాదించారు. ఆదివారం కడ్తాల్ మండలంలోని మాక్తమాదారం గ్రామంలో సర్పంచ్ సులోచన సాయిలు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.జైపాల్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేస్తారని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేలా చూస్తామని వివిధ ప్రజాప్రతినిధులు తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ నుండి పలువురు నాయకులు బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై, ప్రజల కోసం పని చేసే బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించుకోవడమే లక్ష్యంగా పార్టీలో చేరినట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. విపక్ష నాయకుల మాయమాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని.. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల సర్పంచ్ లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# రాష్ట్ర సుభిక్షం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- గుంటకండ్ల సునిత జగదీష్ రెడ్డి

**సూర్యాపేట విశాలభారతి :** బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సతీమణి సునీత జగదీశ్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సూర్యాపేట పట్టణంలోని 31వ వార్డులో కౌన్సిలర్, మహిళా ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. టిఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని తొమ్మిదిన్నర ఏండ్లలో చేసి చూపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే మొదటిస్థానంలో ఉందన్నారు. ప్రజల శ్రేయస్సుకు, రాష్ట్రాభివృద్ధికి ఎంతో ముందుచూపు ఆలోచనతో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని వివరించారు. ప్రజా సంక్షేమ పథకాలు, సూర్యాపేట అభివృద్ధి ఎవరూ చేశారో ప్రజలకు తెలుసని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ మరింత అభివృద్ధిని సాధించాలంటే ఎమ్మెల్యే గా జగదీష్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. వార్డుల్లో కదిలిన గులాబీదండుతో వార్డులు గులాబీమయంగా మారాయి.

# కేసిఆర్ ఆశీర్వాదంతో భీమ్‌గల్ ముఖచిత్రమే మారింది

- భీమ్‌గల్ ప్రాంత ప్రజల ప్రేమ వెలకట్టలేనిది
- భీమ్‌గల్ అభివృద్ధి పరంపరను ఎవరూ ఆపలేరు
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి




**బాల్కొండ విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం భీమ్‌గల్ లింబాద్రీ లక్ష్మి నర్సింహ స్వామి గుడి దగ్గర జరిగింది.ఈ కార్యక్రమానికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డా. మధుశేఖర్,డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు రాజారాం యాదవ్,కోటపాటి నర్సింహ నాయుడు స్థానిక మండల నాయకులు, ప్రజాప్రతినిధుల,బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి వేముల మాట్లాడుతూ ఉద్యమ సమయం నుండి భీమ్‌గల్ గడ్డ బిఆర్ఎస్ అడ్డా అని మంత్రి వేముల అన్నారు.వెనుకబడిన భీమ్‌గల్ ను వందల కోట్లతో మనసు పెట్టి అభివృద్ధి చేశానని అన్నారు.వేంగంటి ప్రాజెక్ట్ ఫారెస్ట్ క్లియరెన్స్ తెచ్చి సాగునీటి గోస తీర్చామన్నారు.పల్లికొండ చెరువు నుండి మిగతా చెరువులు నింపడానికి చైన్ ట్యాంక్ పైపు లైన్ పనులు కూడా పూర్తయ్యాయి అన్నారు.కప్పల వాగు మీద చెక్ డ్యాం లు నిర్మించి,ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా కాళేశ్వరం నీళ్లు రివర్స్ పంపింగ్ చేసి ప్యాకేజీ 21 ద్వారా భీమ్‌గల్,సికింద్రాపూర్, బడా భీంగల్,గొనె గొప్పుల,ముచ్కూర్,బాబాపూర్,బెజ్జోర, మెండోర,చేంగల్ ఇట్లా మండలంలోని సుమారు 20 గ్రామాలకు సాగునీరు అందించే ఏర్పాట్లు చేశామన్నారు.అదే విధంగా కేసిఆర్ ఆశీర్వాదంతో కేటిఆర్, కవిత సహకారంతో భీమ్‌గల్ పట్టణ ముఖచిత్రమే మారిందన్నారు.వంద పడకల ఆసుపత్రి, బస్ డిపో వందల కోట్లతో బి.టి రోడ్లు,సి.సి రోడ్లు,డ్రైయిన్లు, ఓపెన్ జిమ్,పార్క్,సెంట్రల్ లైటింగ్,రాథం చెరువు సుందరీకరణ ఇట్లా అనేక విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని వివరించారు. భీమ్‌గల్ ప్రాంత ప్రజల ప్రేమ వెలకట్టలేనిదనీ,భీమ్‌గల్ అభివృద్ధి పరంపరను ఎవరూ ఆపలేరన్నరు.కాంగ్రెస్ నేతలవి బేకార్,బక్వాస్ మాటలనీ మండి పడ్డారు.ఫాల్తు కాంగ్రెస్ పార్టీ ఫాల్తు గ్యారెంటీలు ప్రకటిస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.స్వయంగా కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్ వచ్చి అక్కడి రైతులకు 5గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్తున్నడనీ అన్నారు. అక్కడి రైతులు 2గంటలు మాత్రమే ఇస్తున్నారని ధర్నాలు చేస్తున్నారని అన్నారు.ఇప్పటికే తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులకు 3గంటల కరెంట్ చాలు అన్నడు అని గుర్తు చేశారు. రైతులపై వాళ్లకున్న అక్కసు బయట పడ్డదనీ,కాంగ్రెస్ తో రైతులకు కరెంట్ ఇబ్బందులే వస్తాయని అన్నారు. రైతులు 24 గంటలు ఇస్తున్న కేసిఆర్ కావాలా రెండు గంటలు, 3గంటలు,5గంటలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ కావాలా ఆలోచన చేయాలని కోరారు. బీజేపీ నీ ప్రజలు నమ్మరనీ,బిఆర్ఎస్ సైనికులు ప్రతీ గడపకు వెళ్లి ఓటు అడగాలన్నారు.లబ్ధిదారులు ఓటు వేసినా ప్రతి పక్షాలకు డిపాజిట్లు రావనీ ఆ స్థాయిలో పని చేయాలనీ పిలుపు నిచ్చారు.మీరిచ్చే ధైర్యంతో గెలుపు పక్కా కేసిఆర్ ని మెప్పించే మెజార్టీ కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.30 రోజులు నా కోసం పనిచేయండి 5 ఏళ్లు మీకు సేవ చేస్తా అన్నారు.బిఆర్ఎస్ మేనిఫెస్టో కార్యకర్తలు ప్రతి గడపకు తీసుకెళ్లాలి వివరించాలని సూచించారు.

# హుస్నాబాద్ లో మళ్లీ సారె మల్లి కారే.

- లేబర్ సంఘం మండల అధ్యక్షులు దోకిడి తిరుపతి

**సైదాపూర్,విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గడపగడపకూ చేరుతున్నాయని లేబర్ సంఘం మండల అధ్యక్షుడు దోకిడి తిరుపతి అన్నారు. మండలంలోని సోమారం గర్రపల్లి గ్రామాలలో ఆయన బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఆదివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్ గెలుపునకు కృషి చేస్తామని ప్రజల నుంచి మద్దతు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ కొడగాని




మోహన్ రావు యూత్ అధ్యక్షులు ఏనమల రమేష్ మొకిడి తిరుపతి దేవరాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులను స్మరిస్తూ సంస్మరణ సభలు

- సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ పిలుపు

**మహబూబాబాద్ బయ్యారం విశాల భారతి:** నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని నేటి గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమంలో కామ్రేడ్స్ చార్ ముజేందర్, చంద్ర పుల్లారెడ్డి, పొట్ల రామనరసయ్య, నీలం రామచంద్రయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, దామినేని వెంకటేశ్వరరావు, కంచర బుచ్చి మల్లు, పంచాది నిర్మల, అంకమ్మ, రంగవల్లి, శాంతక్క, కాచనపల్లి అమరవీరులు, ఎల్లన్న, దొరన్న, ముసిమీ అమర వీరులు, తాటి ముత్తన్న, మురళి, పగడాల వెంకన్న, లాంటి అనేకమంది విప్లవ వీర యోధులు, వీరవనితలు ఈ దోపిడి సమాజం అంతం కోసం భూమి బుక్తి ఈ దేశ విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ నవంబర్ 1 నుండి 9 వ తారీకు వరకు గ్రామ గ్రామాన సంస్మరణ సభలు జరపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న



ప్రజా వ్యతిరేక విధానాలకు ఆదివాసీలను ప్రజలను నిర్వాసితులను చేసి భూములను ఖనిజసంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలకు వ్యతిరేకంగా అమరవీరుల పోరాట స్ఫూర్తితో సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించినప్పుడు మాత్రమే అమరవీరులకు నిజమైన నివాళి అర్పించిన వారం అవుతామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.




# రాజ్యాధికారం కొరకు బహుజనులు ఐక్యంగా పోరాడాలి

- తొమ్మిదో వార్డు నుంచి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో బిఎస్పి లో చేరిక

**సూర్యాపేట విశాలభారతి :** రాజ్యాధికారం సిద్ధించే వరకు బహుజనులంతా ఐక్యంగా ఉంటూ పోరాడాలని సూర్యాపేట బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తొమ్మిదో వార్డులో నూతన పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం సైనికపురి కాలనీకి చెందిన సుమారు 100 మంది బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేసి జానయ్య యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి బిఎస్పి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా బహుజనుల బతుకులు మారలేదని ఇంకెంత కాలం అగ్రకులాల చేతిలో బానిసలుగా ఉందామని అన్నారు.ఓట్లు వేసే యంత్రాలుగా కాకుండా అధికారం దక్కేలా అగ్ర కులాలకు వ్యతిరేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అంతా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ ఎన్నికల్లో సూర్యాపేట బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి గా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఉన్న పార్టీలన్నీ అగ్ర కులాల నాయకత్వంలో నడుస్తున్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో సింహం భాగం ఉన్న బహుజన కులాలు రాజ్యాధికారం దిశగా అందరూ ఐక్యంగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఓట్లు మానవి సీట్లు,అధికారం వారిదా అని ప్రశ్నించారు. బహుజన వాదం బలపడినప్పుడు అగ్ర కులాలకు వణుకు పుడుతుందని ఆదిశగా చైతన్యం వంతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గట్టు గోపి,పంపాటి సైదులు, కేస రాము,కేసు శోభన్, దుర్గాప్రసాద్, ఆల్దాస్ సైదులు, పాతన బోయిన పరిశరాములు, వేశబోయిన మమత, ఎస్ కే నజీర్, పి, సాయి రేఖ, జాని పాషా, చింత మైసయ్య, గండు ప్రభాకర్, బొంత సీతారాములు, బిఎస్పి పార్టీ లో చేరిన వారిలో ఉన్నారు.



# మంత్రి జగదిష్ రెడ్డికి మద్దతుగా ప్రచారం

- యండ్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

**సూర్యాపేట విశాలభారతి :** మంత్రి జగదిష్ రెడ్డిని సూర్యాపేట ఎమ్మెల్యేగా మరో సారి గెలిపించాలని కోరుతూ ఆదివారం సూర్యాపేట మండలం యండ్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను గ్రామ ప్రజలకు వివరిస్తూ చికెన్ సెంటర్లు, కిరాణ షాప్ లతో పాటు గడప గడపకు తిరుగుతూ గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారిని మూడవ సారి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సూరారపు జానయ్య, గ్రామ శాఖ సీనియర్ నాయకులు పంతంగి శ్రీనివాస్, యానాల రాంరెడ్డి, కుంట్ల భీష్మా రెడ్డి, ఉయ్యాల రవి మూర్తి, మండల నాయకులు బుడిగె నవీన్, అండ్లపురి జానయ్య, మార మోహన్ రెడ్డి, యూత్ నాయకులు ఉయ్యాల శివరామకృష్ణ, కాటేపల్లి సందీప్, పల్స పండు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థి దశ మరపురాని జ్ఞాపకం

**సూర్యాపేట విశాలభారతి:** విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువ లేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. రాజాబాహుదుర్ వెంకట్ రామ్ రెడ్డి ఉన్నత పాఠశాల 199596 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక తిరుమల గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. సుమారు 26 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగ క్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సంతోషంగా గడిపారు. విద్య నేర్పిన గురువులను సన్మానించి బహుమతిని ప్రధానం చేశారు . పూర్వ విద్యార్థులంతా తమ వయసుని సైతం పక్కన పెట్టి వినోద కార్యక్రమాల్లో పాల్గొని గీతాలాపన చేస్తూ పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. వాటి గుర్తులతో ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా ఆత్మీయ కలయిక ఏర్పాటుకు కృషి చేసినవారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలువాల నంద కిషోర్ ,షేక్ జహీర్ ,ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ ,డాక్టర్ రవీందర్ ,యం.డి.షరీఫ్, కొణతము జగన్రెడ్డి,రహీమ్,స్రవంతి,యోగిత,విజయ లక్ష్మి ,రమ్య,ఆర్.కల్పన,శ్వేతా,రాచర్ల కల్పన,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.




# పాలస్తీనా ప్రజలపై దుర్మార్గపు సైనిక దాడి ఆపాలి

**జఫర్ గడ్ విశాల భారతి:** యుద్ధకాండను అమానుష దాడులను వెంటనే ఆపి పాలస్తినాపై ఇజ్రాయిల్ దాడులు అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి పశ్చిమ దేశాల అండతో అక్టోబర్ 7 నుండి ఇజ్రాయిల్ పాలస్తీనా పై సాగిస్తున్న యుద్ధకాండను అమానుష దాడులను వెంటనే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సిపిఎం గ్రామశాఖ సమావేశం తాటికాయల రేనా అధ్యక్షా సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా సోమయ్య హాజరై మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఇజ్రాయిల్ పాలస్తీనాపై గాజాను కేంద్రంగా చేసుకొని బికార వైమానిక దాడులతో యుద్ధకాండను కొన సాగిస్తుందని ఇజ్రాయిల్ అమానుష దాడుల్లో 2 వేల మందికి పైగా చిన్నారులతో సహా సుమారు 6000 మంది మృత్యువాత పడ్డారని 78,000 మంది తీవ్రంగా గాయపడ్డారని దాదాపు 10 లక్షల మంది శరణార్థులుగా మారారు. వేల సంఖ్యలో భవనాలు నీటిమట్టం అయ్యాయని చిన్నారులు క్షేత్రగాతులకు వైద్యం అందించేందుకు ఆస్పత్రులకు జనరేటర్లుకు కావలసిన ఇంధనాన్ని కూడా సరఫరా కాకుండా అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రపంచ వ్యాప్తంగా శాంతి కముకలు కోరుతున్న విధంగా పాలస్తనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలన్నారు. ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండిద్దాం ప్రపంచ శాంతి వర్ధిల్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కాట సుధాకర్,నరసింహ, బంగారు చిరంజీవి,సిద్ధం సోమన్న,అనిల్,నల్ల తీగల యాకయ్య, బాబు, వెంకటేశ్వర్లు,భారత లక్ష్మి, శోభ,కోమల,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL PAGE
www.vishalabharati.com
epaper:vishalabharati.com
1 ANNIVERSARY
vishalabharathi Telugu Daily
5
సోమవారం, 30.10. 2023
హైదరాబాద్



# బహిరంగసభ కు తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

**నూతనకల్ విశాల భారతి:** తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరిలో నిర్వహిస్తున్న సమర శంఖారావం భారీ బహిరంగ సభకు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సభకు సీఎం కేసీఆర్ హాజరవుతుండడంతో ప్రజలంతా భారీగా బయలుదేరి వెళ్లారని, కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతుబంధు వంటి అనేక పథకాలే వారి హ్యాట్రిక్ విజయానికి పునాదులు అవుతాయని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. తరలి వెళ్ళిన వారిలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటిసి కందుల దామోదర్ రెడ్డి,పిఎ సిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బత్తుల విజయకుమార్, మండల అధికార ప్రతినిధి విద్యాసాగర్ ,మాజీ మార్కెట్ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్య గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి,బద్దం ప్రశాంత్ ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యువజన సంఘాల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు

**సూర్యాపేట విశాలభారతి:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో వచ్చేనెల మూడవ తేదీ నుంచి చేపట్టే నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు తెలిపారు . ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ. వేంకట రెడ్డితో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోస్టల్ బ్యాలెట్, సువిధఅనుమతులు, కౌంటింగ్ హాల్స్ కౌంటింగ్ ఏజెంట్ల నియామకం, నామినేషన్లు, నియమాలు మరియు నిబంధనలు గురించి చర్చించారు నామినేషన్ స్వీకరించే రోజు నుండి ప్రక్రియ ముగింపు వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు ఇతరులను ఎవరు ప్రవేశించకుడదన్నారు. నామినేషన్ వేసే వారితోపాటు మరో నలుగురిని అనుమతి ఇస్తామని ఉదయం 11 గంటలకు నుండి సాయంత్రం 3 గంటల వరకు మామినేషన్ల పక్రియ జరుగుతుందని తెలిపారు .నామినేషన్ల పూర్తి ప్రక్రియను సీసీ కెమెరాలు ,వీడియో గ్రాఫింగ్ చేయబడుతుందని, నామినేషన్ల ప్రక్రియ పై అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పిడబ్ల్యు ఓటర్లు, 80 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఫామ్12 డి అందజేయడం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ సేకరణ బిఎల్ఓ ల విధుల గురించి ప్రజాప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. పోస్టల్ బ్యాలెట్ లకు సంబంధించిన అన్ని వివరాల ప్రజా ప్రతినిధుల కు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల ప్రచార అవసరము నిమిత్తం వివిధ రకముల అనుమతుల కొరకు సువిధ వెబ్సైట్ ద్వారా అనుమతి కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు నిర్వహణకు, పార్టీ ర్యాలీలు, పార్టీ వాహనాల కొరకు, తాత్కాలిక ఎన్నికల కార్యాలయాలకు ,లౌడ్ స్పీకర్ల కొరకు, హెలికాప్టర్ మరియు హెలిపాడ్ల అనుమతుల కొరకు సువిధ వెబ్సైట్ https://suvidha.eci.gov.in వెబ్సైట్ ద్వారా అనుమతుల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ హాల్స్ సూర్యాపేట జిల్లా పరిధిలో మొత్తం నాలుగు నియోజకవర్గంలో అనగా హుజూర్నగర్ 89, కోదాడ 90, సూర్యాపేట 91 ,తుంగతుర్తి 96, ఎన్నికల నిర్వహణ కొరకు పైన పేర్కొనబడిన నాలుగు నియోజకవర్గాల ఓటింగ్ యంత్రములు భద్రత కొరకు నియోజకవర్గ కేంద్రాల్లో స్ట్రాంగ్ రుములలో భద్రపరచడం జరిగిందని, 30వ తారీకు పోలింగ్ అనంతరం సూర్యాపేట జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గ సంబంధించిన ఓటింగ్ యంత్రాలు ఈవీఎం , వివి ప్యాట్లు అన్ని సూర్యాపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోగల స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరుగుతుందని మూడో తేదీన వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో స్ట్రాంగ్ రూములకు ఎదురుగా,ప్రక్కన ఏర్పాటు చేయబడిన కౌంటింగ్ సెంటర్లలో నిబంధనల ప్రకారం లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు . కార్యక్రమంలో సిపిఐ వెంకటేశ్వర్లు, నేషనల్ కాంగ్రెస్ నుంచి రాజేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ నుండి ఆబీదు, బిఆర్ఎస్ పార్టీ నుండి సత్యనారాయణ ,బిఎస్పీ పార్టీ నుండి స్టాలిన్ ,శ్రీనివాస్ , ఎన్నికల సూపరింటెంట్ శ్రీనివాసరాజు ,వేణు సిబ్బంది పాల్గొన్నారు.





# కూకట్ పల్లి లో కాంగ్రెస్ అలజడి

- పార్టీని వీడిన పలువురు నేతలు
- ఎన్నికల వేళ కారెక్కిన వైనం.

హైదరాబాద్,విశాలభారతి:రాష్ట్రంలో ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది జాతీయ పార్టీల్లో షాక్ పై షాక్ లు తగులుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన రెండో జాబితా తర్వాత సమీకరణాలు ఒక్కసారిగా మారడం తో పాటు అసంతృప్తి సెగలు ఎగిసి పడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ పని చేసే వాళ్లు ప్రజల్లో ఉన్నవాళ్లకే టికెట్ అంటూ సామాజిక న్యాయం ద్వారా టికెట్స్ కారారు చేస్తామని పేర్కొన్న విషయం విధితమే.బడా బాబులకు,పార్టీ అతితులకి పేర్లు ప్రకటించి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ పార్టీ కోసం కూకట్పల్లి నియోజకవర్గం లో గడిచిన 24 గంటల్లో డివిజన్ నుంచు నియోజకవర్గం స్థాయి నాయకులు గులాబీ గూటికి చేరారు.కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు కార్యాలయం లో 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కారెక్కరు. నిన్న బేగంపేట్ డివిజన్ లో బూతు స్థాయి కార్యకర్తలు సమావేశం లో కృష్ణారావు మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గడిచిన ఐదేళ్లలో ఏ ఒక్క రోజు కూడా నియోజకవర్గం ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శ చేశారు. 2014 జూన్ 2న తెలంగాణ ఆవిర్భావించిన తరువాత గడిచిన 9 ఏళ్ళ లో రాష్ట్ర ముక చిత్రాన్ని మార్చిన గొప్ప నాయకుడు సీఎం కెసిఆర్ అని, 69yఏళ్ల పాపాన్ని కడుగుతూ ప్రజల అభివృదద్దే ద్యేయం గా హహర్ నిషలు కష్టపడ్డ సీఎం కెసిఆర్ కి ఎం ఇచ్చి ఋణం తీర్చుకుంటామని కొనియాడారు. దేశం లో ఉన్న 29 ఏ 28 రాస్త్రం లో అభివృద్ధి జరగలేదని, కేవలం తెలంగాణ రాష్ట్ర నంబర్ వన్ చేసిన గనుడు సీఎం అన్నారు. సంక్షేమ పథకాల విషయం లో కూడా అట్టడుగు ప్రజలకు చేరుతున్నాయా లేదా అని నిత్యం అధికారులను అడిగి తెలుసుకుంటూ మరిన్ని పథకాలు మేనిఫెస్టో లో పెట్టి ప్రజల గుండెల్లో చిరస్మరనీయంగా మిగిలిన పోయారు సీఎం కెసిఆర్. గతం లో గత ప్రభుత్వాల వల్ల మౌలిక వసతులు విషయం లో బస్తీ ల్లో కాలనీ లో యుద్ధాలు జరిగే చిత్రాలు ఎన్నో కనిపించేవని ఆయన సభా ముకంగా వెల్లడించారు.కానీ తెలంగాణ రాష్ట్రము సిద్ధించాక విద్యుత్తు కి మంచి నీళ్ళకి రవాణా సౌకర్యాలకు, మరుగు దోడ్ల విషయం లో పెద్ద పీత వేశారు గులాబీ నేత, అందుకే కూకట్పల్లి నియోజకవర్గం లో వేలకోట్లు రూపాయలతో 9 డివిజన్ లలో ఎటువంటి మౌలిక సమస్యలు తలెట్టకుండా 80శాతం పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.అలాగే బేగంపేట్ డివిజన్ లో స్మశానవాటిక ఆధునికరించడానికి ఫనులు ప్రారంభిస్తుంటే స్థానిక హైదరాబాద్ పబ్లిక్ స్కూల్యాజమాన్యం కేసు లు పెట్టి అంతరాయం కలిగించిన కూడా,10కోట్ల నిధులతో స్వర్గదామం వాటికను ఆధునికరణ చేశాను, ముఖ్య అతిధి ఐటీ మంత్రి కేటీఆర్ ప్రారంభం చేసిన విషయం అందరికి తెలిసిందే."ఆలులేదు సూలు లేదు కొడుకు పేరు సోమలింగం" అన్నట్లు టీ కాంగ్రెస్ లో సీఎం రేస్ లో నేనున్నా అంటూ ఒకరి పై ఒకరు ఆరోపణలు చేస్తున్న వారిని చూసి జర మోసపోకండి, నియోజకవర్గం లో హహర్ నీషలు కష్టపడి అభివృద్ధి చేశాను, ఓటు అడిగే హక్కు నాకే ఉందంటూ హ్యాట్రిక్ తో పాటు భారీ మెజారిటీ ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి ఎంకే ఆర్ చేశారు.నిన్న భారాసా లో చేరిన వారు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగల్ రావు. పార్టీని నమ్ముకుని ఎన్నో సేవా కార్యక్రమలు చేస్తూ ఉన్న వారికి సముచిత స్థానం ఇవ్వలేదని స్థానికేతరులకు అవకాశం కల్పించడం పట్ల బాధను వ్యక్తం చేశారు. అలాగే రాజకీయ భవిష్యత్తు కోసం బీ ఆర్ ఎస్ లో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. అందరి తో కలివిడిగా ఉండే ఎంఎల్ ఏ మాధవరం కృష్ణా రావుతో కలిసి ముందుకు సాగుతాని, గెలుపుకు మెజారిటీకి దోహద పడుతాని స్పష్టం చేశారు.

**ఓల్డ్ బోయినిపల్లి లో గులాబీ ప్రచారం**

కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ లో మూడో రోజు పాదయాత్ర అత్తహాసంగా సాగింది. ముందుగా చాముందేశ్వరి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ముద్ధం నర్సింహా యాదవ్ స్థానిక డివిజన్ లో ఎల్ బీ నగర్ పాముల బస్తీ, సిక్కుల బస్తీ,ఒడ్డెర బస్తీ,ఎస్సి బస్తీ ల్లో ఇంటింటికి తిరుగుతూ గులాబీ బోస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారంను ముమ్మరం చేశారు. గడిచిన 9 ఏళ్ళ లో డివిజన్ ఏ స్థాయి లో అభివృద్ధి చెందిందో గమనించి ప్రజలు ఓట్ వేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కెసిఆర్, మంత్రి కేటీఆర్, ఎంఎల్ఏ కృష్ణా రావు ఈ ముగ్గురి సహకారం తో ఓల్డ్ బోయిని పల్లి డివిజన్ అభివృద్ధి చెందింది అన్న విషయం మరువద్దు అని కారు గుర్తు కు ఓట్ వేసి నియోజకవర్గం కు ఈశాన్య మూలైన ఓల్డ్ బోయిని పల్లి అత్యధిక మెజారిటీ తో సత్తా చాట్టాలని కోరారు. ఈకార్యక్రమం లో బేగంపేట్ డివిజన్ కార్పొరేటర్ మహేశ్వరీ శ్రీహరి,డివిజన్ ప్రెసిడెంట్ సురేష్ యాదవ్, జనరల్ సెక్రటరీ నరేష్,సీనియర్ నాయకులు తాళ్ల రాజయ్య,రఘు,బోయిని పల్లి మార్కెట్ మాజీ నరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు కర్రీ లావణ్య, కూకట్పల్లి మైనార్టీ అధ్యక్షుడు ఇజాజ్ ,డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్,జనరల్ సెక్రటరీ మేకల హరినాథ్, ఎస్సీ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, మట్టి శ్రీనివాస్, జగంహంగీర్, సీనియర్ నాయకులు మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పసుల అశోక్ యాదవ్



**నూతనకల్ విశాల భారతి:** మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పసుల అశోక్ యాదవ్ ని నియమించినట్లుగా పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి అదేశానుసారం, మాజీమంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ సూచనతో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైరు శైలేందర్ తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెల్పుల రమేష్ నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి సమక్షంలో నూతనకల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పసుల అశోక్ యాదవ్ ఏన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నూతనకల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేస్తానని ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఉండే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు .అదేవిధంగా నా నియామకానికి సహకరించిన మాజీమంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ మరి ముఖ్యంగా నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దలు అన్న నాగం సుధాకర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు అని వారన్నారు .ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కళ్ళెం కృష్ణా రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు జటంగి గణేష్ యాదవ్, సామ ఉపేందర్ రెడ్డి, రేణిగుంట రాజలింగం, మట్టపల్లి సురేష్ యాదవ్, బంటు బంద్రీ,నెల్లుట్ల మహేష్, బంటు క్రాంతి, తుంగతుర్తి విద్యాసాగర్* తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# పినపాకలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

- ఈసారి పాయం ఒంటరిగా బరిలోకి దిగుతాడా,చరిత్రను తిరగరాస్తాడా..?
- అసంతృప్తులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ
- చైతన్యవంతులైన ఓటర్లు అడుగు ఎటువైపు

**మణుగూరు విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో రాజకీయాలు రోజుకో రకంగా మారుతున్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థిగా ఇప్పటికే రేగా కాంతారావు పేరుని ప్రకటించగా, ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ శుక్రవారం విడుదల చేసిన రెండో విడత జాబితాలో పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాయ వెంకటేశ్వర్లు పేరును ప్రకటించింది, పినపాక నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు మొత్తం 17 మంది ఆశవాహులు దరఖాస్తు చేసుకోగా వీరందరి పేర్లను వడపోసి వివిధ రాజకీయ సమీకరణాలను పరిశీలించిన కాంగ్రెస్ పెద్దలు చివరకు పాయం వెంకటేశ్వర్లు పేరునే ఖరారు చేశారు. దీంతో టికెట్ కోసం చివరి నిమిషం వరకు ప్రయత్నించిన చందా సంతోష్కుమార్, పోలెబోయిన శ్రీవాణి, బట్ట విజయ్ గాంధీ లకు చివరికి నిరాసే మిగిలింది. పినపాక నియోజకవర్గం లో అత్యంత సీనియర్ నాయకులైన చందా సంతోష్ కుమార్ ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుని ఏర్పాటు చేసుకుని ప్రతి ఒక్క కార్యక్రమంలో పాల్గొంటూ, పార్టీ అధిష్టానంతో అందరి మన్ననలు పొందుతూ, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళ్లారు. పాయం వెంకటేశ్వర్లు పేరును అధిష్టానం ఫైనల్ చేయడంతో నిరాశకు గురయ్యారు.పార్టీ కోసం ఎంతో కష్టపడుతూ వచ్చిన తమనీ కాదని డబ్బులు వెదజల్లి టికెట్ తెచ్చుకున్నారని ఆశావహులు మండిపడుతున్నారుకాంగ్రెస్ పార్టీలో ఇంతవరకు పార్టీకి సేవలు చేసిన కొంతమంది సీనియర్ అసంతృప్తులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీకి దిగనున్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఆశావాహులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి ఎంతో కొంత ప్రభావం చూపుతారని తెలుస్తోంది. పినపాక నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండే ఏ ఒక్క పార్టీకి గాని ఏ ఒక్క రాజకీయ నాయకుడికి గాని ఎమ్మెల్యేగా రెండోసారి గెలిపించేందుకు ప్రయత్నాలు చేయలేదు. పాయం వెంకటేశ్వర్లు తాను ఒంటరిగానే బరి లోకి దిగుతాడా? లేక కాంగ్రెస్ సీనియర్ నాయకులని కలుపుకొని వెళ్తడా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. పాయం వెంకటేశ్వర్లు పినపాక నియోజకవర్గం లోని కాంగ్రెస్ సీనియర్ నాయకులను కలుపుకొని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే పినపాక గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆశాబావం వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ ఓటర్లు అయితే ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి మంత్రంతో ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. పినపాక నియోజకవర్గం లో ఓటర్లు పూర్తిగా చైతన్య వంతులే,ఈ నియోజకవర్గంలో పరిశ్రమలు అధికంగా ఉండడంతో ఉద్యోగ, విద్యావంతులే అధిక ఓటర్లు కావడంతో చైతన్యవంతంతో వారి ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఈసారి ఓటరు చైతన్యవంతంతో కలిసి ఏ పార్టీని గెలిపిస్తారో ఏ నాయకుడికి పట్టం కడతారో వేచి చూడాలి,ఏది ఏమైనా ఈ రాజకీయ చదరంగంలో ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలతో కలిసి సైనికుల్లా పనిచేస్తే గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయగలరని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# శ్రీ సాయి మందిరాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ

- తాతా మధు, డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం విశాల భారతి:** పట్టణంలోని కాలేజీ సెంటర్లో గల శ్రీ సాయిబాబా వారి మందిరానికి విచ్చేసి ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధు, బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ సందర్భంగా ఆలయ ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ వారి ఇరువురిని శాలువాలతో సత్కరించారు.తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి

- మాజీ ఎమ్మెల్యే వేముల

**చిట్యాల విశాఖ భారతి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నకిరేకల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో "ప్రజ ఆశీర్వాద" సభ కార్యక్రమంలో బాగంగా నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వేముల వీరేశం ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. 2014 లో గెలిచిన తర్వాత దర్మారెడ్డి కాలువకు 285 కోట్లు నిధులు తీసుకొచ్చి పనులు ప్రారంభించానన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యే తన స్వంత లాభం చేందాడు తప్ప చేసింది ఏమిలేదన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన 06 గ్యారంటీ స్కీమ్ లను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఇచ్చిన తెలంగాణలో ఆత్మహత్యలు తప్ప అభివృద్ధి లేదని అన్నారు. సోనియాగాంధీ నీళ్ళు నియామకాలు నిధుల కేటాయింపులో జరుగుతున్న అన్యాయాన్ని చూసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని తుంగలో తొక్కి కుటుంబ పాలన చేసి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వండి అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెన్షన్ 4వేలు, మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం, పెళ్ళైన ఆడపడుచులకి గృహలక్ష్మి పథకం కింద 2500 ఇస్తుందని,2లక్షల రుణ మాఫీ చేస్తుందని, రైతు బందుని 15వేలకి పెంచుతుందని, కళ్యాణ లక్ష్మినీ కొనసాగిస్తూ పెండ్లికి తులం బంగారం ఇస్తామని అన్నారు. గందమల్ల బస్వాపూర్ నుండి 25వేల ఎకరాలకు కూడా నీళ్ళు తెచ్చుకుందామని,ధర్మారెడ్డి కాల్వ నిర్మాణం పూర్తి చేసి చెరువులకు నీళ్లు అందిస్తానని అన్నారు. మన గ్రామాలను నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని అన్నారు. హస్తం గుర్తు మీద ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ మానిఫెస్టో లో ప్రకటించిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం బిఆర్ ఎస్ పార్టీ పార్టీ నుండి పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరారు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, కాటం వెంకటేశం, కొన్ రెడ్డి ధర్మారెడ్డి, లెంకల విజయేందర్ రెడ్డి, నర్రా మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దుల లింగస్వామి, మాజీ సర్పంచ్ లు ఏళ్ల వెంకటరెడ్డి, కట్టగూరి మల్లేష్, కమ్మలపెల్లి కొమురయ్య, నాయకులు బట్టు ఐలేష్,మాజీ ఉపసర్పంచ్ కొన్ రెడ్డి మహిపాల్ రెడ్డి,ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, నాయకులు గుడిసె యాదయ్య, మేడి కృష్ణయ్య మేడి శ్రీను మేడి ప్రదీప్ మేడి అశోక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసి చట్టాల అమలులో రాజకీయ పార్టీల వైఖరి వెల్లడించాలి

- ఆదివాసి సంఘాల జెఏసి రాష్ట్ర చైర్మన్ దాట్ల నాగేశ్వరరావు

**మణుగూరు విశాల భారతి :** రానున్న ఎన్నికల్లో ఆదివాసి భవితత్వం మనుగడ కొరకు ఆదివాసి సంఘాల జేఏసి ఆధ్వర్యంలో జేఏసి జిల్లా చైర్మన్ వాగబోయిన చంద్రయ్య దొర అధ్యక్షతన ఆదివారం నాడు తోగ్గూడెం సమ్మక్క సారక్క గుడి వద్ద సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఏసి రాష్ట్ర చైర్మన్ దాట్ల నాగేశ్వరావు విచ్చేసి మాట్లాడారు. ఆదివాసీలకు త్వరలో జరగబోయే ఎన్నికలు అత్యంత కీలకమని, ముఖ్యంగా ఎన్నికల లో పాల్గొంటున్న రాజకీయ పార్టీలు ఆదివాసి చట్టాల అమలులో వారి యొక్క వైఖరిని వెల్లడించాలని అన్నారు. అంతేకాకుండా గ్రామస్తులు వారి గ్రామాల వారిగా సమస్యల పరిష్కారం కొరకు అజెండా రూపొందించాలని, ఆదివాసి పోరాట యోధుల ఫలితంగా వచ్చిన చట్టాలు అమలు జరిగినప్పుడు రాజ్యాంగం ద్వారా వచ్చిన అవకాశాలకు సార్ధకత ఉంటుంది అని, అంతేకాకుండా రానున్న కాలంలో గ్రామ గ్రామాన చైతన్యం చేయడానికి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అన్ని పార్టీల మేనిఫెస్టోలలో ఐదవ షెడ్యూల్ ప్రాంతానికి సంబంధించిన ప్రత్యేక అంశాలు ఉండకపోవడం వలన ఆయా రాజకీయ పార్టీలకు ఆదివాసుల పట్ల గల చిత్తశుద్ధిని అర్థం చేసుకోవాలని అన్నారు . ఆదివాసీ మనుగడ పైన నూతనంగా కొత్త కులాలను ఎస్టీ జాబితాలో కలపడం తీవ్ర ప్రభావంను చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సరఫ కోటేశ్వరరావు ,ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు కొమరం అనిల్ కుమార్, వజ్జా జ్యోతి బస్, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు వాగబోయిన శ్రీను, పాలవంచ శ్రీను, కోరం కృష్ణ, రమేష్, కలివేటి పవన్, అశ్వపురం జే ఏ సి నాయకులు కల్లూరు నరసింహారావు ఇరప వెంకటేశ్వర్లు, కోడి నాగరాజు ,సోడే రవికుమార్ దొర ,కలం సాంబశివరావు ,గనిబోయిన ముత్తయ్య, పూణెం నాగరాజు, కాటిబోయిన నరేష్, కొమరం కోటి, సోలం వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# కోతుల నుండి విముక్తి

**దేవరుప్పుల విశాల భారతి:** పాలకుర్తి నియోజకవర్గంలో ఏడాదిగా కోతుల బెడదతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి,బిఆర్ఎస్ నాయకుడు ఏల సుందర్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కోతులను పట్టిస్తున్నారు. అందులో భాగంగానే కొడకండ్ల మండల కేంద్రం లోని పాండవుల గుడి సమీపంలో తిరుపతి నుండి 8 గ్రూపులుగా వచ్చిన మంకీ క్యాచర్స్ తో బోనులు ఏర్పాటు చేయించి దాదాపు ఒకే రోజు 200 కోతులను పట్టించారు. ప్రజల బాగు కోసం ఏల సుందర్ కోతుల సమస్య పరిష్కారం దిశగా చేపట్టిన ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని ఆదివారం కొడకండ్ల గ్రామ పెద్దలు ప్రారంభించి వీక్షించారు. సోమసుందర్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఆదర్శనీయమని ప్రజల బాగు కోసం కృషి చేస్తున్న ఏల సోమసుందర్ ను గ్రామస్తులు ,గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ధరావత్ జ్యోతి రవీంద్ర నాయక్,మాజీ జిసిసి ఛైర్మెన్ గాంధీ నాయక్, ఏఎంసి ఛైర్మెన్ పేరం రాము ,ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందే యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మాయ చేసే వారి పట్ల జాగ్రత్త

- ధరణి వద్దంటున్న వారిని బంగాళాఖాతంలో కల్పాల్సిందే
- బిఆర్ఎస్ వలనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమైంది
- తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి సభలో సీఎం కేసీఆర్ వెల్లడి




**తుంగతుర్తి విశాల భారతి:** ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి కానీ అందులో ప్రజలే గెలవాలని సీఎం కేసీఆర్ అన్నారు. గత రెండు తపాలుగా ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ను గెలిపించుకున్నారని, అద్భుతమైన ప్రగతి చూస్తున్నారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో దళిత బంధు అన్ని మండలాలు రావాలని ఎమ్మెల్యే గాదర్ కిషోర్ కోరారు. పక్కన కర్ణాటకలో కూడా 24 గంటలు కరెంటు హామీ ఇచ్చి ఇప్పుడు అక్క పొలాలు ఎండబెడుతున్నారు. అని విమర్శించారు. తిరుమలగిరిలో నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. లక్ష మెజార్టీతో గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గంలో అన్ని మండలాలకు దళిత బంధు ఇస్తామని చెప్పారు. ధరణి తీసేసి బంగాళాఖాతంలో విసిరేస్తామని రాహుల గాంధీ, బట్టి విక్రమార్క, అంటున్నారని గుర్తు చేశారు. బంగాళాఖాతంలో వేస్తామని వారిని తీసి బంగాళాఖాతంలో వేస్తామని అన్నారు. ధరణి వల్ల రైతుబంధు రైతు బీమా డబ్బులు నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తాయని అన్నారు. పోడు భూములకు పట్టాలిస్తామని అన్నారు. పోడు పట్టాలు ఇవ్వడమే కాకుండా వారికి రైతుబంధు ఇస్తామని చెప్పారు. తండాలకు కొత్త గ్రామపంచాయతీలుగా తీసుకొచ్చామన్నారు.తుంగతుర్తి నియోజకవర్గం రక్తం ఏరుగా పారేదని అన్నారు. గాదరి కిషోర్ వచ్చాక అభివృద్ధి పాదంలో నిలిచిందని అన్నారు.కాళేశ్వరం జలాల వల్ల అద్భుతంగా పంటలు పండిస్తున్నానన్నారు రెండు ఎలక్షన్లలో గాదరి కిషోర్ గెలిపించినందుకు అభివృద్ధిని చూస్తున్నారు మీ ఊర్లోకి పోయి నేను చెప్పిన దాన్ని చర్చించండి నిజం ఏమిటో తెలుసుకోండి. ధరణి నమ్మితే నేరుగా బ్యాంకు ఖాతాలో జమాయతు ఉన్నాయని అన్నారు. రైతుబంధు డబ్బులు నేరుగా బ్యాంకు ఖాతాలకు వస్తున్నాయని అన్నారు ధరణితో లాభాలు ఉన్నాయి కానీ నష్టాలు లేవు మీ భూమి మీద మీకే అధికారం ఉందని బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టబెట్టింది ధరణి పోతే పైరవీ కార్లు అధికారులు మళ్ళి లంచాల వ్యవహారం మొదటి వస్తాయి నేడు నేరుగా మీ ఖాతాలోకి వస్తున్నాయి బిఆర్ఎస్ సర్కార్ వస్తే ఎటువంటి పైరవులకు ఆస్కారం ఉండదన్నారు. పదేళ్లు నుంచి ప్రజారాజ్యం నడుస్తున్నది సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నాం మళ్లీ అధికారంలోకి రాగానే రైతుబంధును క్రమంగా 16,000 చేస్తాం పెన్షన్లు కూడా పెంచుకుందాం. పెన్షన్లు మూడు వేల నుంచి సంవత్సరానికి 500 చొప్పున 5000 రూపాయలు ఇస్తాం అని అన్నారు తెలంగాణ అద్భుతమైన అభివృద్ధి జరిగింది. ఈ అభివృద్ధిని ఇలాగే కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వానికి గెలిపించండి. 60 ఏళ్లు మోసం చేసిన కాంగ్రెస్ నయా మోసం నయా అబద్ధాలు చెబుతూ మళ్లీ మీ ముందుకు వస్తుంది దయచేసి వారికి ఓటు బుద్ధి చెప్పండి ఇంత భారీ ఎత్తున తరలివచ్చిన జనాలు చూస్తే ఈ సభ ద్వారా బీఆర్ఎస్ గాదరి కిషోర్ కుమార్ గెలవబోతున్నాడని అని అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు,స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, పార్లమెంట్ మెంబర్ బడుగుల లింగయ్య యాదవ్, మండలాల జడ్పిటిసిలు,ఎంపీపీలు,ఎంపిటిసి సర్పంచులు కార్యకర్తలకు పాల్గొన్నారు.

## నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**దేవరుప్పుల విశాల భారతి:** దేవరుప్పుల మండలం, రామరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని రామరాజుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం కృష్ణ, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకుడు ఇప్ప పృథ్వి రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్వినిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.బిఆర్ఎస్ ప్రభుత్వం, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి ప్రజలను పథకాల పేరుతో మోసం చేసాడని ఆరోపించారు. రామరాజుపల్లి గ్రామంలో డబల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి రెండు సంవత్సరాలకు పైగా గడిచిపోయినా కనీసం పిల్లర్లు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. గ్రామ పంచాయితీ కార్యాలయం పూర్తి కాకుండానే ఎన్నికల కోడ్ అమలుకు కొన్ని గంటల ముందుగా ఆగమేఘాల మీద ప్రారంభం చేసారనికేవలం కాంట్రాక్టులు కమిషన్ల కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కక్కుర్తి పడుతున్నారని అన్నారు.దళిత బంధు, బీసీ బంధు, గృహ లక్ష్మి ఆశ చూపి అనేక మంది కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకుని చివరకు మొండి చెయ్యి చూపారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు అమలు చేస్తామని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బెదిరిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పటికయినా తమ పద్ధతి మార్చుకోవాలని లేని పక్షంలో డిసెంబర్ 9 న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే వారందరి పైన చట్టపరమయిన చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ ప్రజలవద్దకు వెళ్లి 6 గ్యారంటీలను వివరించి, బిఆర్ఎస్ పార్టీ మోసాలను కూడా వివరించి కాంగ్రెస్ గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాదారపు యాదగిరి, మాజీ సర్పంచ్ కళ్లెం మల్లయ్య, దాసగాని నర్సయ్య, బోయిని లింగయ్య, బోయిని మల్లేష్, దాసగాని తుకారాం, ఉప్పునూతల కృష్ణ, దాసగాని రవి, బేతి విష్ణు, బోయిని రాజు, బండి రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజు, యువజన అధ్యక్షులు సురేష్, యువజన నాయకులు అశోక్, జంపన్న, ఉప్పునూతల సుమన్, మాదారపు కృష్ణ, సోమచందర్, కుందేళ్ళ రాజు, పేలివెళ్ళి శ్రీను, ఎనగందుల నర్సయ్య, మాదారపు ఎల్లయ్య, మాదారపు నర్సయ్య మేస్త్రి, గణపురం ఉపేందర్, ఉప్పునూతల వీరాస్వామి, బండి పరుశ రాములు, బండి భాస్కర్, బండి మధు, ఉప్పునూతల చందు, మాదారపు కృష్ణ, బండి ఉపేందర్, ఉప్పునూతల యాదగిరి, ఉప్పునూతల నారాయణ, జిల్లెల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సమిష్టి కృషితో బిఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలి.

- బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్

**దేవరుప్పుల విశాల భారతి:** దేవరుప్పులమండలం, కామారెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సంస్థాగతంగా పార్టీ పటిష్టత, బూత్‌ల వారీగా ఎన్నికల్లో తీసుకోవాల్సిన చర్యలపై మండల పార్టీ అధ్యక్షుడు తీగల. దయాకర్, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, జిల్లా నాయకులు పల్ల.సుందర్ రామ్ రెడ్డి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గెలిపె లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు. అనంతరం వారి పర్యవేక్షణలో బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత.రవి, మండల అధికార ప్రతినిధి సుడిగేల.హనుమంతు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్ల బోయిన గిరి యాదవ్,ఎంపిటిసి మహ్మద్ జాకీర్ హుస్సేన్,ఉప సర్పంచ్ మరాఠీ కృష్ణ,రైతు బంధు నాయకులు ఈదునూరి నర్సింహ రెడ్డి,నాయకులు బిళ్ళ యాదవ రెడ్డి,దుద్దుల పరుష రాములు,ఓడపెల్లి రవీందర్,యువజన నాయకులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




## వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమి ఖాయం

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్

**చౌటుప్పల్ విశాల భారతి:** పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ గోశిక స్వామి అధ్యక్షతనసమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ హాజరైనారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న సారత్రిక ఎన్నికల్లో అవకాశవాద టిఆర్ఎస్ పార్టీని ఓడించడమే కమ్యూనిస్టు లక్ష్యమని ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని ఆయన అన్నారు. అవకాశవాద రాజకీయాలకు టిఆర్ఎస్ పెట్టింది పేరు అని మొదటి మేనిఫెస్టోలో పెట్టినటువంటి ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని రెండోసారి అధికారంలోకి రావడం కోసం తప్పుడు హామీలను మేనిఫెస్టోలో చేర్చి అవకాశవాద రాజకీయాలకు తెరలేపిన ఘనత టీఆర్ఎస్ పార్టీకి చెల్లుతుందని వారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకుని ఓట్లను దండుకుంటుందని వారు విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయకుండా ఇచ్చిన హామీలను విస్మరిస్తూ నియంత పరిపాలన చేయడం ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో స్వీకరించే పరిస్థితి లేదని వారు అన్నారు. అవకాశవాదంగా ప్రజలు మోసం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ సార్వత్రిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపట్టణ కార్యదర్శి బండారు నరసింహ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా అవ్వారు రామేశ్వరి గడ్డం వెంకటేష్మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ దండా అరుణ్ కుమార్ ఆకుల ధర్మయ్య గోశిక కరుణాకర్ బొడ్డు అంజిరెడ్డి ఉష్కాగుల రమేష్ ఎర్ర ఉషయ్య చికూరు ఈదయ్య దాసు ఎండి ఖయ్యూం పాల్గొన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న గ్రామస్తులు

- బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**పాలకుర్తి విశాల భారతి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం తిరుమలగిరి గ్రామంలో గోవిందు హరికుమార్ గత వారం రోజుల క్రితం అనారోగ్య కారణంతో చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఆ కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు.

ఇద్దరు ఆడపిల్లలు ఉన్నఆ నిరుపేద కుటుంబాన్ని చూసి గ్రామస్తుల మనసు చలించిపోయి మృతునికి భార్య శిరీషకు తిరుమలగిరి గ్రామస్తులంతా కలిసి 10, 000 రూపాయలు ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.





# కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి

- ఎమ్మెల్యే చిరుమర్తి
- అమ్మనబోలు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్

**నార్కట్ పల్లి,విశాలభారతి:** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నూతన మండలంగా ఏర్పాటైన అమ్మనబోలులో ఎన్నికల ప్రచారాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ఈ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి తో కలిసి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఏళ్ల పాటు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో పాలకుల నిర్లక్ష్యం వల్ల తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని ప్రస్తుతం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర అన్ని రంగాల్లో ముందు కెళుతుందని రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ పెన్షన్లు, వంటి పథకాలతో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందనన్నారు. రౌడీయిజం దౌర్జన్యాలతో రాజకీయాలు చేస్తున్నవారికి ప్రజలే ఓటుతో సమాధానం చెప్పాలని అన్నారు. అమ్మనబోలు మండలం కోసం ఎన్నో సంవత్సరాల నుండి మీరంతా చేస్తున్న పోరాటం గూర్చి ముఖ్యమంత్రికి వివరించి మండల ఏర్పాటు కోసం పట్టుబట్టి ఏర్పాటు చేయించానని మనబోలు మండలాన్ని మరింత అభివృద్ధి చేయాలని,రెవిన్యూ, ఎంపీడీవో, పోలీస్ కార్యాలయాలు నిర్మించాలని, సిసి రోడ్లు డ్రైనేజీలని నిర్మించి మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని శాంతియుతంగా ఉన్న నియోజకవర్గంలో విధ్వంసాలు సృష్టించాలని కొందరు చూస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ బి.ఆర్.ఎస్ అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అభివృద్ధిని గూర్చి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచ్ బద్దం వరలక్ష్మి రాంరెడ్డి, ఉప సర్పంచ్ జాన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్మ గిరి, మాజీ సర్పంచ్ సత్తయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు బిక్షం రెడ్డి, వెంకట్ రెడ్డి, గణేష్, వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపిటిసి లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబుకు మద్దతుగా..

**చౌటుప్పల్ విశాల భారతి:** పట్టణ కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షుడు అన్ను భాయ్ ఆధ్వర్యంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నారా భువనేశ్వరి బ్రాహ్మిని లోకేష్ పిలుపు మేరకు "నిజం గెలవాలి" అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు నల్ల రిబ్బన్లు కండ్లకు కట్టుకొని నిరసన తెలుపారు. తదనంతరం మేము సైతం బాబు కోసం అనే నినాదాలతో నిజం గెలవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్ల పర్వతాలు భూమిరెడ్డి మల్లారెడ్డి సూర్వి జంగయ్య గౌడ్ వర్కాల వెంకటేశం సయ్యద్ వహీద్ నరసింహారెడ్డి బిక్షపతి రాంబాబు శ్రీను రాజు మోహన్ పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**సూర్యాపేట మఠంపల్లి:** హుజుర్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం, మంచ్యాతండ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు హుజుర్ నగర్ ఎమ్మెల్యే శ్రీ శానంపూడి సైదిరెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు.పార్టీలో చేరిన వారిలో మంచ్యా తండ నుంచి సపావత్ సైదా నాలుగో వార్డ్ మెంబర్ భూక్య బాలాజీ, సపావత్ హుస్సేన్, రూపావత్ సుధాకర్, సపావత్ బిచ్చా, రూపావత్ బిక్యా, రూపావత్ శంకర్, సపావత్ రామారావు, భూక్య జేతు, సపావత్ బాలాజీ, రూపావత్ సైదు, రూపావత్ రమేష్, బుక్మి జామ, రూపావత్ సక్కా, సపావత్ జాని,రూపావత్ బాలు,మలోతు సర్దార్, తదితరులు చేరారు.



## కారు జోరును హస్తం ఆపలేదు

- మండల సీనియర్ నాయకులు దారమళ్ళ వెంకన్న

మోతె విశాల భారతి: మండల పరిధిలోని నేరడవాయి గ్రామం నుండి ప్రజా ఆశీర్వాద సభకు ర్యాలీతో బయలుదేరుతున్న సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో మా ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని రైతులు, యువకులు మహిళలు పేదలు బడుగు బలహీన వర్గాలు బిఆర్ఎస్ పార్టీ వెంటే ఉన్నారని ఏ హస్తం మా కారు జోరుని ఆపలేదని మరలా గెలిచేది మేమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ముప్పాని శ్రీధర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు దారమళ్ళ వెంకన్న, గ్రామ సర్పంచ్ అన్యపర్తి సబితా కిరణ్ , ఉప సర్పంచ్ టి హనుమాచారి, ఉపాధ్యక్షులు కొచ్చర్ల సైదులు , గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి లంజపల్లి శ్రీను, సీనియర్ నాయకులు పెరుగు ఉపేందర్, జి బోజ్యా, మాజీ ఎంపిటిసి పెరుగు మహేష్ , యువ నాయకులు దారమళ్ళ బాబు, దారమల్ల గోవర్ధన్,వార్డు మెంబర్లు పార్టీ కార్యకర్తలు రైతులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.





## వేడుక పెండ్లి రోజుది ప్రచారం కారు పార్టీది.

- ఎన్నికల నిబంధనలా ? మాకు పట్టవు
- అడుగడుగునా ఉల్లంఘనలే అయిన చర్యలు శూన్యం

**బోడుప్పల్, విశాలభారతి:** పేరుకే పెండ్లి రోజు దవత్ ప్రచారం మాత్రం కారు పార్టీ నాయకులది...ఇది మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు యుదేచ్ఛగా చేస్తున్న ఉల్లంఘన. అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు.కాలనీల్లో పుట్టిన రోజులు, పెండ్లి రోజుల పేరుతో దావత్ లను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.ఆదివారం నాడు రాత్రి సమయంలో పీర్జాదీగూడ 11 వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి అధ్వర్యంలో ఒక అపార్ట్ మెంట్ లో పెండ్లి రోజు వేడుకను ఏర్పాటు చేసి మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రితి రెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డిలతో పాటు బీఆర్ఎస్ నేతలు వచ్చి కారు పార్టీకే ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం దాదాపు రెండు వందల మందికి మద్యం ఏర్పాటు చేసి విందు ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు అక్కడికి వెళ్ళి కవరేజి చేస్తుండగా మల్లారెడ్డి కోడలు ప్రితి రెడ్డి దౌర్జన్యంగా కెమెరాలు గుంజుకుని పోటోలు,వీడియోలను డిలీట్ చేశారు. అక్కడికి ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ రాధిక టిం చేరుకోని అనుమతులు లేకుండా ఇలాంటి గ్యాదరింగ్ లు నిర్వహించారాదని అనడంతో అమేపైకి దుసుకువచ్చారు.దాదాపు రెండోందల మందికి మద్యం ఏర్పాటు చేస్తే ఎక్సైజ్ శాఖ అనుమతి తీసుకోవాలని ఇలా చేయడం సరైనది కాదని వార్నింగ్ ఇచ్చారు. అప్పటికే పరిస్థితి గమనించిన స్థానిక కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి గోడ దూకి పారిపోయాడు. విషయం తెలుసుకున్న మేడిపల్లి సీఐ ఘటన స్థలానికి చేరుకుని అందరినీ అక్కడి నుండి పంపించారు. అనంతరం జరిగిన ఘటనపై ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ మేడిపల్లి పీఎస్ లో ఫిర్యాదు చేస్తానని తెలిపారు. మరీ ఇంత బహిరంగంగా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఎమైన చర్యలు ఉంటాయా లేదా చూడాలి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

vishalabharathi Telugu Daily



సోమవారం,
30.10. 2023
హైదరాబాద్



# ఫ్యామిలీ స్టార్.. సూపర్ హీరో లుక్

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కు నేషనల్ వైడ్ గా మంచి క్రేజ్ అందుకుంటున్నాడు కానీ ఫ్యాన్ ఇండియా రేంజ్ లో అయితే అతనికి సక్సెస్ రావడం లేదు. ప్రతిసారి తన సినిమాలతో భారీ స్థాయిలో హడావిడి చేస్తున్న రౌడీ స్టార్ బాక్సాఫీస్ వద్ద మాత్రం పెట్టిన పెట్టుబడులకు సరైన ప్రాఫిట్స్ తీసుకురావడం లేదు. అయినప్పటికీ తన ప్రయత్నాలు ఆపకుండా ఎంతో పాజిటివ్గా ముందుకు కొనసాగుతూ ఉన్నాడు. ప్రస్తుతం విజయ్ ఫ్యామిలీ స్టార్ అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పరుశురాం దర్శకత్వంలో చేస్తున్న ఈ సినిమా సంక్రాంతికి గ్రాండ్ గా విడుదల కాబోతోంది. ఇక రీసెంట్ గా వచ్చిన ఫస్ట్ లుక్ టీజర్ కూడా బాగానే అట్రాక్ట్ చేసింది. దానికి తోడు అందులోని డైలాగ్ 'ఐరనే వంచాలా ఏంటి..' బాగా వైరల్ అయింది. ఎప్పటికప్పుడు విజయ్ అయితే తన క్రేజ్ ను పెంచుకోవడమే కాకుండా సినిమాపై పాజిటివ్ వైబ్ క్రియేట్ అయ్యే విధంగా ముందుకు కొనసాగుతూ ఉన్నాడు. ఇక రీసెంట్ గా మరికొన్ని ఫోటోలు అతను విడుదల చేసాడు. అందులో విజయ్ ఒక పిక్ లో అయితే సూపర్ హీరో తరహాలో దర్శనమిచ్చాడు. అలాగే సింపుల్ కూల్ స్టీల్ కూడా ఇచ్చిన విజయ్ ఈ స్టిల్స్ ఎందులోవి అనేది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. ఏదైనా యాడ్ ప్రమోషన్ లో పాల్గొన్నారా ఫ్యామిలీ స్టార్ సంబంధించిన ఫోటోలా అనే కామెంట్స్ అయితే వస్తున్నాయి. ఏదేమైనా విజయ్ మాత్రం ఈ లుక్స్ లో అదిరిపోయాడు అని పాజిటివ్ రియాక్షన్స్ వస్తున్నాయి. విజయ్ దేవరకొండకు ఎలాంటి పాత్రలు అయినా చేయగలడు అని ఈ ఫోటోలు చూస్తేనే అర్థమవుతుంది అంటూ మరికొందరు కామెంట్ చేస్తున్నారు. ఇక విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్ సినిమాపై అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ఎందుకంటే ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్న పరుశురామ్ తోనే విజయ్ గీతగోవిందం సినిమా చేసి బాక్సాఫీస్ వద్ద ఒక బిగ్ సక్సెస్ చూశాడు. దీంతో ఈ కాంబినేషన్ కు మార్కెట్లో హై డిమాండ్ అయితే ఉంది. దిల్ ఈ సినిమాలను నిర్మిస్తున్నాడు. ఇక విజయ మరొక వైపు గౌతమ్ తిన్ననూరి తో పాటు టాక్సీవాలా డైరెక్టర్ రాహుల్ తో కూడా సినిమా చేస్తున్నాడు.

# సాంప్రదాయం C/O సమంత

రాజీ (శ్రీలంకన్ మిలిటెంట్) లాంటి బోల్డ్ పాత్రలో నటించినా లేదా జెస్సీగా ఏమాయ చేసినా.. అందమైన మనసున్న భార్యగా మజిలీ చేసినా.. ఖుషీ ప్రేమికురాలిగా ఆకట్టుకున్నా.. అది సమంతకే చెల్లింది. సామ్ ఏం చేసినా సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది. ఇటీవల మయోసైటిస్ నుంచి నెమ్మదిగా బయటపడుతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. దీనికి అమెరికాలో చికిత్స ఇంకా కొనసాగుతోంది. మరోవైపు సమంత తన కెరీర్ ప్రణాళికలను లైట్ తీస్కోవడం లేదు. వైద్య చికిత్స కోసం కొన్నాళ్ల పాటు బ్రేక్ తీసుకున్నా కానీ, భవిష్యత్ ప్రణాళికలపై దృష్టి సారిస్తూనే ఉంది. ఇంతలోనే మోడలింగ్ అసైన్ మెంట్స్, బిజినెస్ ప్లాన్స్ విషయంలోను ఎంతో తెలివైన ఎత్తుగడలతో ముందుకు వెళుతోంది. ఇప్పుడు పాపులర్ బ్రాండ్ లేడీ దుస్తులకు ప్రచారం చేస్తోంది. తాజాగా ఇన్ స్టాలో సామ్ షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ చూపరుల దృష్టిని విశేషంగా ఆకర్షించింది. ముదురు పచ్చ రంగు స్లిట్ మిడీ .. ఎరుపు రంగు బాటమ్ ని ధరించి ఎంతో స్టైలిష్ గా ఫోజిచ్చింది సమంత. ఇందులో ఎంతో ట్రెడిషనల్ గా కనిపిస్తున్నా, అంతకుమించి సామ్ షైనింగ్ లుక్ మనసుల్ని దోచింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా దూసుకెళుతోంది.





# నవంబర్ 1న 'తంగలాన్' టీజర్

చియాన్ విక్రమ్ నటిస్తున్న కొత్త సినిమా "తంగలాన్". ప్రముఖ దర్శకుడు పా రంజిత్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. పార్వతీ, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతోంది. పా రంజిత్ నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. "తంగలాన్" సినిమాను జనవరి 26న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఇవాళ ప్రకటించారు. పాన్ ఇండియా స్థాయిలో హిందీతో పాటు నాలుగు భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. "తంగలాన్" రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ లో చియాన్ విక్రమ్ పవర్ ఫుల్ గా కనిపిస్తున్నారు. విక్రమ్ రా అండ్ రస్టిక్ క్యారెక్టర్ లో తన నటనతో సర్ ప్రైజ్ చేయబోతున్నట్లు పోస్టర్ ద్వారా తెలుస్తోంది. నవంబర్ 1వ తేదీన "తంగలాన్" సినిమా టీజర్ ను రిలీజ్ చేయబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించారు.

# కొత్తింట్లోకి చందమామ ఫ్యామిలీ!



చందమామ కాజల్ అగర్వాల్ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. ఇటీవలే భగవంత్ కేసరితో మరో బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకుంది. కమర్శియల్ గా ఈసినిమా విజయం చందమామకి మంచి బ్రేక్ నిచ్చిన చిత్రంగా నిలిచింది. ప్రస్తుతం అమ్మడి చేతిలో కొన్ని ప్రాజెక్ట్ లున్నాయి. వాటిలో సత్యభామ అనే ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమా కూడా ఉంది. ఇదే ఉత్సాహంలో అమ్మడు తాజాగా కొత్తింట్లోకి గృహప్రవేశం చేసింది. Also Read జూలీ మేడమ్ థెరపీ చూసారా? భర్త గౌతమ్ కిచ్లూ..కుమారుడితో కలిసి గృహ ప్రవేశం చేసిన ఫోటోల్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ సందర్భంగా ఓ ఆసక్తిర పోస్ట్ పెట్టింది.`ఈ విషయాన్ని మీతో పంచుకోవడం చాలా బావోద్వేగాలతో ముడిపడి ఉంది. మా పవిత్రమైన కుటుంబం కోసం ఈవారంలోనే గృహప్రవేశానికి సంబంధించిన పూజ జరిగింది. ఇది మేము ఎంతో ప్రేమతో కట్టుకున్న ఇల్లు. దీన్ని దేవుడి ఆశీర్వాదంగా భావిస్తున్నాను. మేము ఎంతో సంతోషంగా ఉన్న సందర్భం ఇది` అని రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ ఇన్ స్టాలో వైరల్ గా మారింది. మొత్తానికి కాజల్ సొంతింటి కల నెర వేరిందని తెలుస్తుంది. భర్త..బాబుతో సంతోషకరమైన జీవితాన్ని గడుపుతూనే వృత్తిలోనే అంతే బిజీగా ఉంది. పెళ్లి చేసుకుని..పిల్లల్ని కన్న తర్వాత అవకాశా లు రావని రిలాక్స్ అయ్యే భామలకు కాజల్ ఓ స్ఫూర్తి అని చెప్పొచ్చు. తెలుగులో వరుసగా అవకాశా లు..విజయాలు అందుకుంటూ తనదైన మార్క్ వేస్తుంది.



# నవంబర్ 4న రాబోతున్న 'శంకర్ దాదా ఎంబీబీఎస్' రీ రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి నటించిన శంకర్ దాదా ఎంబీబీఎస్ సినిమా 2004లో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. అలాంటి కల్ట్ క్లాసిక్ హిట్‌ను మళ్లీ థియేటర్లోకి తీసుకొస్తున్నారు. మెగా ప్రొడక్షన్స్ ద్వారా ఈ చిత్రం నవంబర్ 4న భారీ ఎత్తున రీ రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో గురువారం నాడు ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. మెగా బ్రదర్ నాగబాబు, హీరో శ్రీకాంత్ ఈ మూవీ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. అనంతరం.. నాగబాబు గారు మాట్లాడుతూ.. 'ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తుండటం ఆనందంగా ఉంది. ఈ మూవీ వచ్చి 19 ఏళ్లు అవుతోంది. ప్రతీ 20 ఏళ్లకు ఓ జనరేషన్ మారుతుంటుంది. టీవీ, యూట్యూబ్‌లో పాత సినిమాలను చూడరు. కానీ ఇలాంటి సినిమాలకు రిపీటెడ్ ఆడియెన్స్ ఎక్కువగా ఉంటారు. ఒకప్పుడు థియేటర్లో రిపీటెడ్ రన్స్ ఉండేవి. కానీ ఇప్పుడు ఓటీటీ, చానెళ్లకు సినిమాలు వెళ్లిపోతున్నాయి. ఇలాంటి సినిమాలను థియేటర్లోనే ఎక్స్‌పీరియెన్స్ చేయాలి. మళ్లీ 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లేలా ఉంటుంది. అప్పుడు అన్నయ్య గారు ఎంతో అందంగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ ఏదో అలా వస్తే చిన్న సీన్ చేయించారు. వైష్ణవ్ చైల్డ్ ఆర్టిస్ట్‌గా చేశాడు. నా ఫ్రెండ్ ఆహుతి ప్రసాద్ ఇప్పుడు లేరు. ట్రైలర్ చూశాకా ఇవన్నీ నాకు గుర్తొచ్చి బాధ, సంతోషం కలిగాయి. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ.. '2004ని నేను ఎప్పుడూ మరిచిపోలేను. నేను హీరోగా ఫుల్ బిజీగా ఉన్న టైంలోనే మున్నాభాయ్ లగేరహో రీమేక్ గురించి వార్త వినిపించింది. 'హీరో పక్కన ఉండే కారెక్టర్ నాకు ఎలా ఉంటుంది అన్నయ్యా?' అని చిరంజీవి గారిని అడిగాను. నవ్వి వదిలేశారు. చివరకు ఆ పాత్ర నాకు వచ్చింది. అన్నయ్యతో కలిసి నటించే అవకాశం రావడం నా అదృష్టం. ఆయనది ఎంతో కష్టపడేతత్త్వం. ఇప్పటికీ నన్ను ఏటీఎం అని పిలుస్తుంటారు. ఈ సినిమా ఇప్పుడు రీ రిలీజ్ అవుతోంది. పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. సురేష్ కొండేటి మాట్లాడుతూ.. 'శంకర్ దాదా ఎంబీబీఎస్‌తో నాకు ఎంతో అనుబంధం ఉంది. వెస్ట్ గోదావరి ఏరియాలో డిస్ట్రిబ్యూట్ చేశాను. ఆ టైంలో నాకు ఎంతో లాభాన్ని తెచ్చి పెట్టింది. ఈ సినిమాతోనే నాకు మెగా డిస్ట్రిబ్యూటర్ అనే పేరు వచ్చింది. అలాంటి సినిమా మళ్లీ రీ రిలీజ్ అవుతుండటం నాకు ఆనందంగా ఉంది' అని అన్నారు. ధర్మేంద్ర మాట్లాడుతూ.. 'నాగబాబు గారు మమ్మల్ని ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉంటారు. శ్రీకాంత్ గారు మాకు ఎప్పుడూ ఏటీఎం లాంటి వారే. నవంబర్ 4న సినిమాను రిలీజ్ చేస్తున్నాం. చాలా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నామ'ని అన్నారు.






# లింగడు చిత్రం ప్రేక్షకులకు నచ్చుతుంది

సుధా అర్జున, అంబికా వాణి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం "లింగడు". "ద గివర్ ఆఫ్ సాల్వేషన్" అనేది ఉపశీర్షిక. కె.ఎస్. రవీంద్ర నాయక్ రచన, దర్శకత్వం వహిస్తుండగా పెండ్లి ప్రభాకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. "లింగడు" చిత్ర టైటిల్ ఫస్ట్ లుక్‌ని ఇటీవల (ప్రముఖ నటులు శ్రీకాంత్ చెతులమిదుగా విడుదల చెసిన విషయం తెలిసిందే. ఈ చిత్ర దర్శకులు కె.ఎస్. రవీంద్ర మాట్లాడుతూ.. "లింగడు" చిత్రం మాస్ అంశాలతో పాటు లవ్ ట్రాక్ చాలా అద్భుతంగా వచ్చింది అవుట్‌పుట్. మా సినిమాని కొంతమందికి చూపించడం జరిగింది. వారి దగ్గర నుండి చాలా రెస్పాన్స్ వచ్చింది. టీమ్ మొత్తం హ్యాపీగా వున్నాం. మంచి హిట్ కొట్టబోతున్నాం. నా మొదటి సినిమాలాగా ఎక్కడా లేదని ప్రముఖులు ప్రశంసించడం ఆనందంగా వుంది. హీరో హీరోయిన్లు చాలా నాచురల్‌గా నటించారు. పాత్రలు మాత్రమె కనిపిస్తాయి. అంద అద్భుతంగా నటించారు నటీనటులందరూ. నాకు సపోర్ట్ చేసిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇక మా నిర్మాత పెండ్లి ప్రభాకర్ బడ్జెట్ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాకు ఏది కావాలన్నా సమకూరుస్తున్నారు. ఇలాంటి నిర్మాత దొరకడం, మాకు ఇంత ఫ్రీడం ఇవ్వడం చాలా హ్యాపీగా వుంది. వచ్చిన అవుట్‌పుట్ కూడా చాలా బాగుంది. ప్రేక్షకులందరికీ నచ్చుతుంది. తప్పకుండా మీ అందరి ఆశీర్వాదం మాకు వుండాలి" అని అన్నారు.

# ఆ హీరోయిన్ రేంజ్ మామూలుగా లేదే!

ఫాంలో ఉన్న భామలకే అవకాశాలు. కాంపిటీషన్ రేసులో ఉన్నా ఛాన్సులు రావడం అన్నది అంత ఈజీగా లేదు. ఓవైపు కొత్త భామల నుంచి పోటీ... మరోవైపు సీనియర్ నాయికలు నుంచి..ఫాంలో ఉన్న నటీమణుల్ని క్రాస్ చేసుకోవడం ఛాన్స్ అందుకోవడం అంటే లక్ ఉండాలి. ఆ విషయంలో చెన్నై బ్యూటీ ప్రియాంక మోహన్ అదృష్ట వంతురాలిగానే కనిపిస్తుంది. నాని హీరోగా నటించిన గ్యాంగ్ లీడర్ తర్వాత శ్రీకారంలో నటించిన బ్యూటీకి రెండు సినిమాలు చేదు అనుభవాన్నే మిగిల్చాయి. దీంతో ఏడాదిన్నర పాటు తెలుగు ఛాన్సులు రాలేదు. అయితే కోలీవుడ్ లో మాత్రం బిజీగానే గడిపింది. సరిగ్గా ఇదే సమయంలో పవన్ కళ్యాణ్ సరసన ఓజీలో ఛాన్స్ అందుకుంది. ఇప్పడిదే అవకాశం కొత్త అవకాశాలు దారులు వేసినట్లు కనిపిస్తుంది. ఇటీవలే మరోసారి నేచురల్ స్టార్ నాని సరసన సరిపోదా శనివారంలో ఛాన్స్ దక్కించుకుంది. ఫ్లాప్ ఇచ్చిన హీరోయిన్ ని మళ్లీ నాని సినిమాకి ఎంపిక చేయడం ఏంటి? అన్న ఓ సందేహం ఉన్నా? దానికి బధులు రిలీజ్ తర్వాత దొరుకుతుంది. తాజాగా అమ్మడు రవితేజ కథానాయకుడిగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కనున్న చిత్రంలోనూ ఈ భామనే తీసుకుంటున్నట్లు వినిపిస్తుంది. ఇవిగాక మరో రెండు ఛాన్సులు చేతిలో ఉన్నాయని అంటు న్నారు. వాటిలో పలువురి భామల్ని పరిశీలించి చివరిగా ప్రియాంక దగ్గర లాక్ అయ్యే అవకాశం ఉందని వినిపిస్తుంది. తెలుగు లో సక్సెస్ లు లేకపోయినా అమ్మడు అవకాశాలతో మాత్రం ముందంజలో ఉంది. ఓజీని రెండు భాగాలు రిలీజ్ చేస్తున్నారు. ఇదొక గ్యాంగస్టర్ నేపథ్యంలో తెరకెక్కుతోన్న చిత్రం. ప్రియాంక పాత్ర కీలకంగా ఉంటుందని వినిపిస్తుంది. ఈసినిమాపై అమ్మడు సైతం ఆశలు భారీగానే పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఓజీ క్రేజ్ తో కొత్త అవకాశాలు అందుకుంటుంది. అయితే ఓజీ ఫలితం అమ్మడి ఫేట్ ని డిసైడ్ చేస్తుందన్నది గుర్తుంచుకోవాలి. పవన్ సరసన నటించిన హీరోయిన్లు టాలీవుడ్ లో బిజీ హీరోయిన్లగా మారింది చాలా తక్కువ మందే. మరి వాళ్లలో ప్రియాంక నిలుస్తుందా? లేదా? అన్నది చూడాలి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.